మన
# క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...

## నేటి మాట

దేవునిపై నమ్మకం లేనివాడు కాదు, ఆత్మవిశ్వాసం లేనివాడే నా దృష్టిలో నాస్తికుడు



-స్వామి వివేకానంద

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 53 | సోమవారం 09 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

# త్రీ సిస్టర్స్ ఆత్మహత్య కేసు.. తండ్రే చంపేశాడా?
## విచారణలో సంచలన నిజాలు

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ లోని భారత్ సిటీలో ముగ్గురు అక్కా చెల్లెళ్లు భవనం 9వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కొరియన్ లవ్ గేమ్ కు బానిసలై.. అందులో ఇచ్చిన టాస్కుల్లో భాగంగానే వాళ్లు చనిపోయారని పోలీసులు భావించారు. కానీ.. తవ్వుతున్న కొద్దీ.. ఆ ముగ్గురి తండ్రి గురించిన నిజాలు బయటికొస్తున్నాయి. త్రీ సిస్టర్స్ సూసైడ్ కేసు దర్యాప్తులో భాగంగా.. వారి తండ్రి చేతన్ కుమార్ గురించి ఆరా తీయగా విస్తుపోయే విషయాలు బయటికొచ్చాయి. 2015లో నమోదైన ఒక సూసైడ్ కేసులో చేతన్ పేరు ఉండటం కొత్త అనుమానాలకు దారితీసింది.

డీసీపీ నిమిష్ పాటిల్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలికల తండ్రి చేతన్ 2015లో ఒక మహిళతో సహజీవనం చేశాడు. షాహిబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్ కాలనీలో ఉండేవాడు. అకస్మాత్తుగా ఆ మహిళ భవనం పై నుంచి కిందపడి మరణించింది. చేతన్ పైనే అనుమానాలు తలెత్తాయి. విచారణలో అతని పాత్ర లేదని పేర్కొంటూ అప్పటి పోలీసులు సూసైడ్ గానే కేసును క్లోజ్ చేశారు. ఇప్పుడు ఆ విషయమే కూతుళ్ల ఆత్మహత్య


2 లో

కేసులో కొత్తకోణం చూసేందుకు దారితీసింది. కానీ ఎలాంటి సాక్ష్యాధారాలు లేవు. ప్రస్తుతం చేతన్ కు ముగ్గురు భార్యలు. సుజాత, హీనా, టీనా.. వీరు ముగ్గురు బంధువుల అమ్మాయిలే కావడం గమనార్హం. చనిపోయిన ముగ్గురు బాలికల్లో నిషిక సుజాతకు పుట్టగా.. ప్రాచీ, పాఖీ లు హీనాకు పుట్టారు.

కీలకంగా మారిన సూసైడ్ నోట్

కాగా.. పిల్లల మానసిక స్థితిపై కుటుంబ వాతావరణం, ఇంటి పరిస్థితుల ప్రభావం ఏ మేరకు ఉందనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. తండ్రికే ఆఖరి సందేశం.. తల్లుల ప్రస్తావనే లేదు.

## ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి 7 మెటీరియల్స్ దగ్ధం: శిఖాగోయల



2 లో

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్అగ్నిప్రమాదంపై విచారణ జరుగుతోందని ఎఫ్ఎస్ఎల్ డీజీ శిఖాగోయల్ వెల్లడించారు. ఈ ప్రమాదంలో జరిగిన ఆస్తినష్టంపై అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారని, నష్టం అంచనాకు వచ్చాక వివరాలు వెల్లడిస్తామన్నారు. ఇవాళ ఫోరెన్సిక్ లాబొరేటరీస్ ను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నిన్న ఉదయం 10.08 గంటలకు ఎఫ్ఎస్ఎల్లో అగ్నిప్రమాదం జరిగిందని, మంటలను మొదట ఎఫ్ఎస్ఎల్ ఉద్యోగి ఒకరు గుర్తించారని చెప్పారు.

## పాఠశాలలో షాకింగ్ ఘటన.. ఫేర్వెల్ డే ముసుగులో అశ్లీల నృత్యాలు


2 లో

## పవన్ కల్యాణ్ గారు ఒక్క ఛాన్స్ ఇవ్వండి-మరో వీడియో రిలీజ్ చేసిన హర్షవీణ


2 లో

## బైక్ పోయిందని కేసు పెడితే దిక్కులేదు కానీ చలాన్లు వేస్తారా?


2 లో

## సాగర్ కాల్వలోకి దూసుకెళ్లిన కారు.. భార్య మృతి.. లభించని భర్త ఆచూకీ..!


2 లో

## ఆన్ లైన్ గేమింగ్ ముఠా ఆటకట్టించిన జీఎస్టీ అధికారులు



2 లో

## మున్సిపల్ ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం.. ఎస్ఈసీ ఉత్తర్వులు

2 లో

## ప్రేమ విషయం ఇంట్లో చెప్పిన ప్రేయసి.. ప్రియుడు షాకింగ్ నిర్ణయం


2 లో



# తెలంగాణ రైతులకు శుభవార్త

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్)

## రైతు భరోసాకు లైన్ క్లియర్

- ఆర్బీఐ వద్ద 9,000 కోట్ల ఇండెంట్..
- బహిరంగ మార్కెట్ నుంచి భారీ రుణం
- ఫిబ్రవరి 10న ఈ-వేలం.. ఖజానాకు నిధులు చేరే అవకాశం
- రుణం విడుదలైన వెంటనే రైతుల ఖాతాల్లోకి భరోసా డబ్బులు
- యాసంగి రైతుల జాబితా సిద్ధం.. పంపిణీకి పూర్తి ఏర్పాట్లు
- మున్సిపల్ ఎన్నికల తర్వాతే రైతు భరోసా - సీఎం రేవంత్ క్లారిటీ
- రూ.21 వేల కోట్ల రుణమాఫీ.. సంక్షేమంలో వివక్షలేదన్న సీఎం
- గిట్టుబాటు ధర- సన్న వడ్లకు 500 బోనస్‌తో రైతులకు భరోసా

తెలంగాణ రైతులకు శుభవార్త. రైతు భరోసా పథకంపై కీలక అప్‌డేట్ వచ్చింది. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా నిధుల విడుదలకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందుకోసం బహిరంగ మార్కెట్ నుంచి తెలంగాణ ప్రభుత్వం పెద్ద మొత్తంలో రుణం తీసుకోనున్నట్లు తెలిసింది. బహిరంగ మార్కెట్‌లో రుణం కోసం ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు (ఆర్బీఐ) రూ.9000 కోట్ల రుణం కోసం తెలంగాణ ప్రభుత్వం ఇండెంటు పెట్టింది. 13 ఏళ్ల కాల పరిమితితో రూ.2000 కోట్లు, 16 ఏళ్ల కాల పరిమితితో మరో రెండు వేలకోట్లు, 21 ఏళ్ల కాల పరిమితితో మరో రూ.2,500 కోట్లు, 27 ఏళ్ల కాల పరిమితితో రెండున్నర వేలకోట్ల మేర తెలంగాణ ప్రభుత్వం రుణం తీసుకోనుంది.

## కిడ్నాప్ కేసులో మంచు విష్ణుకు నోటీసులు.. అరెస్ట్ తప్పదా?


2 లో

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): విద్యార్థి సంఘం నాయకుల కిడ్నాప్ కేసులో టాలీవుడ్ నటుడు మంచు విష్ణుకు తిరుచానూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో విచారణకు హాజరవ్వాలని ఆదేశించారు. కాగా మంచు విష్ణు ఇప్పటికే ఫిక్స్ చేసుకున్న షూటింగ్ షెడ్యూల్ కారణంగా 15వ తేదీ తరవాత విచారణకు వస్తానని చెప్పారు. ఇప్పటికే పీఆర్వో సతీష్ సమా మరో 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## హిందువుల్లో 4 రకాలు ఉన్నారు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్


2 లో

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారతదేశంలో నివసించే ప్రతిఒక్కరూ హిందువే అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. 100 సంవత్సరాల సంఘ్ ప్రయాణం అనే కార్యక్రమంలో మోహన్ భగవత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ అనేది నామవాచకం కాదని, భారతదేశ నాగరిక స్వభావాన్ని ప్రతిబింబించే విశేషణం అని వ్యాఖ్యానించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో మందు పంపిణీ చేయలేదని.. చేయి కోసుకున్న యువకుడు

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హడావిడి నెలకొంది. పురపోరులో సత్తాచాటేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఎత్తులు, పైఎత్తులు వేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటుగా, విపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతలు కూడా ప్రచారం మొదలెట్టేశారు. ప్రచార పర్వం కూడా జోరుగా సాగుతోంది. మరోవైపు పోలింగ్ తేదీ అయిన ఫిబ్రవరి 11 సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ఆకర్షించేందుకు పార్టీలు ఆఖరి అస్త్రాలను బయటకు తీస్తున్నాయి. ఎన్నికల ప్రచారం మరికొన్ని గంటల్లో ముగియనున్న నేపథ్యంలో మద్యం, మాంసం, నగదుతో ఓటర్లను ఎరవేసేందుకు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే తమ ఊరిలో మద్యం పంచడం లేదంటూ ఓ యువకుడు చేయి కోసుకున్న ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

సంగారెడ్డి జిల్లా జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఓ వార్డుకు చెందిన జాకీర్ అనే యువకుడు..


2 లో

తమ వార్డులో మందు పంచడం లేదని చేయి కోసుకున్నాడు. పక్క వార్డులో మద్యం పంచుతున్నారు.. మీరు కనీసం క్వార్టర్ కూడా ఇవ్వడం లేదంటూ సెల్ఫీ వీడియో తీసుకుని మరీ ఈ పని చేయడం విస్తుపోయేలా చేస్తోంది. తనకు డబ్బులే ముఖ్యమంటూ జాకీర్ మాట్లాడటంపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. ఎంత మద్యానికి అలవాటు పడితే మాత్రం.. ఎన్నికల్లో మందు పంచలేదని ప్రాణాలు తీసుకుంటారా అని కొంతమంది నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు

## ఏపీలో పీక్స్‌కు కుల రాజకీయాలు.. నాగబాబు సెన్సేషనల్ కామెంట్స్


2 లో

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ప్రతి మనిషి ఏదో ఒక కులంలో పుడతారు. పెరిగి పెద్దవుతాడు. ఇంటి పేరుతో సహా గోత్రం వంటి సంప్రదాయ పద్ధతులు సైతం కులం నుంచే వస్తాయి. అయితే పౌరుషం కూడా కులం నుంచే పుడుతుంది. కాకపోతే మేమే గొప్ప అన్న విధానం కొందరిలో మాత్రమే ఉంటుంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కులం అనేది వెర్రితలలు వేస్తోంది. తమకు మించిన వాళ్లు లేరు అనేలా కొన్ని కులాల ఆధిపత్యం కొనసాగుతోంది. సినిమా, రాజకీయం పేరుతోనూ కులాల మధ్య కుంపట్లు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో తాజాగా జరిగిన ఓ ఘటన మరోసారి సంచలనంగా మారింది.

కోర్టుకు సిట్ నివేదిక

తిరుమల లడ్డూ వ్యవహారంలో ఇటీవల కోర్టుకు సిట్ నివేదిక అందజేసింది. అయితే ఈ నివేదికలో లడ్డూ తయారీలో నెయ్యి కల్తీ జరిగిందని, కానీ జంతువుల కొవ్వు కలవలేదని పేర్కొంది. ఇప్పుడు ఈ రెండు అంశాలే ఏపీలో కులాల మధ్య రాజకీయ రగడకు దారి తీశాయి.

కొవ్వు కలవకపోయినా

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలవకపోయినా సీఎం చంద్రబాబు దుష్ప్రచారం చేశారని వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు.

## హిందువుల్లో 4 రకాలు ఉన్నారు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారతదేశంలో నివసించే ప్రతిఒక్కరూ హిందువే అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. 100 సంవత్సరాల సంఘ్ ప్రయాణం అనే కార్యక్రమంలో మోహన్ భగవత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ అనేది నామవాచకం కాదని, భారతదేశ నాగరిక స్వభావాన్ని ప్రతిబింబించే విశేషణం అని వ్యాఖ్యానించారు. భారత్ లోని ముస్లింలు, క్రైస్తవులు ఈ దేశానికి చెందినవాళ్లే అని చెప్పారు. భారతదేశంలో నాలుగు రకాల హిందువులు ఉన్నారని అన్నారు. మొదటిరకంలో మేం హిందువులం అని గర్వంగా చెప్పండని ప్రకటించేవారు, రెండో రకంలో మేం హిందువులం అయితే గర్వపడడానికి ఏం ఉంది అని అడిగేవాళ్లు, మూడోరకంలో మృదువుగా ఉండేవాళ్లు.. వీళ్లు అడిగితేనే హిందువులం అని చెబుతారు.

నాలుగోరకం వాళ్లు హిందువులం అని మర్చిపోయనవాళ్లు లేదా మర్చిపోయేలా చేయబడ్డ వాళ్లు అని అన్నారు. ఇంకా ఎక్కువ మందిని తాము హిందువులం అని మర్చిపోయేలా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. హిందుత్వాన్ని స్వీకరించాలంటే తమ విశ్వాసం, భాష, మతపరమైన ఆచారాలను వదులుకోవాల్సిన అవసరం లేదన్నారు. హిందుత్వం మీ భద్రతకు హామీ ఇస్తుందన్నారు. ఒక వ్యక్తి విశ్వాసం, ఆహారపు అలవాట్లు మరియు భాష బిన్నంగా ఉండొచ్చని కానీ మనమంతా ఒకే సమాజం, ఒకే సంస్కృతి, ఒకే దేశం అని అన్నారు. దీన్నే హిందుత్వం అని పిలుస్తామని, దీన్నే భారతీయత అని పిలవచ్చన్నారు.

## ఏపీలో పీక్స్‌కు కుల రాజకీయాలు.. నాగబాబు సెన్సేషనల్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ మాత్రం సీఎం చంద్రబాబుపై రెచ్చిపోయి ఘాటు విమర్శలు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ పైనా విమర్శల వర్షం కురిపించారు. దీంతో టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై దాడలు చేశారు. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీ, కాపు కులంపై దాడి చేశారంటూ ప్రచారం చేశారు. కాపు కులానికి చెందిన అంబటి రాంబాబు, బీసీ వర్గానికి చెందిన జోగి రమేశ్ పై దాడికి కులాలపై ఉన్న చిన్నచూపుతోనేనంటూ ఆరోపించారు. పవన్ కల్యాణ్ అండ చూసుకునే టీడీపీ నేతలు అంబటి, జోగి రమేశ్ పై దాడి చేశారని వ్యాఖ్యానించారు.

పవన్ కల్యాణ్‌కు గట్టిగా

ఈ వ్యాఖ్యలు కాపు కులానికి చెందిన పవన్ కల్యాణ్‌కు గట్టిగా తగిలాయి. కానీ ఆయన సైలెంట్‌గానే ఉన్నారు. ఎక్కడా కులాల ప్రస్తావన లేకుండా ప్రసంగం చేశారు. కానీ కాపుకులానికి చెందిన కొంతమందిలో ఆందోళన మొదలైంది.నిజంగా కాపు కులంపై వివక్ష సాగుతుందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే కాపు కులంపై వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారంపై పవన్ కల్యాణ్ స్పందించకపోయినా ఆయన తమ్ముడు, జనసేన నేత, ఎమ్మెల్సీ నాగబాబు స్పందించారు.

## పాఠశాలలో షాకింగ్ ఘటన.. ఫేర్వెల్ డే ముసుగులో అశ్లీల నృత్యాలు

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పాఠశాల అంటే దేవాలయంతో సమానం. విద్యార్థులు విద్యాలయంలో చదువుతో పాటు క్రమశిక్షణ, సమాజంలో ఎలా నడుచుకోవాలో అనే విషయాలను నేర్చుకుంటారు. నేటి బాలలే రేపటి పౌరులు.. కాబట్టి వారిని ఉన్నతమైన పౌరుడిగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. కానీ.. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే అసభ్య కార్యక్రమాలు చేపట్టడం పట్ల పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా వ్యవస్థను అపహాస్యం చేసి పాఠశాలలో అశ్లీల నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

వివరాల్లోకి వెళితే.. ఏపీ లోని పార్వతీపురం మన్యం జిల్లాలోని ఓ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో జరిగింది. పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన ఫేర్వెల్ డే వేడుకల్లో సంబంధిత ఉపాధ్యాయులు హిజ్రాలను ఆహ్వానించారు. అనంతరం రికార్డింగ్ డాన్సులు, అశ్లీల హావభావాలతో కూడిన నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహానికి గురయ్యారు. విద్యాలయంలో విద్యార్థులకు మంచి ఏదో చెడు ఏదో చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా ప్రవర్తించడం పట్ల గ్రామస్తులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు విద్యార్థులపై చెడు ప్రభావం చూపుతాయని తల్లిదండ్రులు, గ్రామస్తులు, రాఖీ× నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈ తరుణంలో పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఘటన పై పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమా ల్లో వైరల్ గా మారాయి.

## బైక్ పోయిందని కేసు పెడితే దిక్కుల లేదు కానీ చలాన్లు వేస్తారా? బెజవాడలో వ్యక్తి వింత నిరసన

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): విజయవాడలో ఓ వ్యక్తి వినూత్న నిరసనకు దిగాడు. బైక్ పోయినప్పుడు కేసు పెడితే పట్టుకోలేని పోలీసులు కొత్త బండి కొనుక్కుంటే ఫైన్ వేసే అధికారం ఎక్కడని ప్లకార్డు ప్రదర్శిస్తూ రోడ్డుపై బైటాయించాడు. ఆ వ్యక్తి సీపీ ఆఫీస్ ముందే నిరసన తెలపడంతో పోలీసులు అక్కడకు చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ అతడు నిరసన విరమించుకోలేదు. దీంతో పోలీసులు అతడిని బలవంతంగా స్టేషన్ కు తరలించారు. ఇక మూడేళ్ల క్రితం బైక్ పోవడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది.

స్టేషన్ చుట్టూ తిరిగినా మూడేళ్ల నుండి బైక్ దొరక్కపోవడంతో తీవ్ర నిరాశ చెందినట్టు చెబుతున్నాడు. ఇప్పుడు కొత్త బైక్ తీసుకుని రోడ్డు మీదకు వస్తే వచ్చీ రాగానే ఛలాన్ వేయడంతో ఆవేదనతో నిరసనకు దిగినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం వ్యక్తి నిరసన తెలిపిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్లు సైతం ఆ వ్యక్తికి సపోర్ట్ చేస్తున్నారు. అతడి బైక్ పోయినప్పుడు మూడేళ్లు అయినా తీసుకురాలేనివాళ్లు ఇప్పుడు ఎలా ఫైన్ వేస్తారని ప్రశ్నిస్తున్నారు.

## ఆన్ లైన్ గేమింగ్ ముఠా ఆటకట్టించిన జీఎస్టీ అధికారులు




న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆన్ లైన్ గేమ్స్ తో సంపాదించిన డబ్బుకు జీఎస్టీ ఎగవేయడంతో.. ఆ ముఠా గుట్టును జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు రట్టు చేశారు. హైదరాబాద్, ముంబై, ఢిల్లీలలో జీఎస్టీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. దేశవ్యాప్తంగా ఆన్ లైన్ గేమింగ్ నిర్వహిస్తున్న ముఠా.. రూ.5 వేల కోట్ల విలువైన జీఎస్టీలను ఎగ్గొట్టినట్లుగా గుర్తించారు. ఈ ముఠాలో ఇద్దరు నిందితులైన ఏసుప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలను జీఎస్టీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ ఈ గేమింగ్ సిండికేట్ కు మాస్టర్ మైండ్లుగా ఉన్నట్లు తేలింది. కొన్నేళ్లుగా దేశమంతటా గేమింగ్ నెట్వర్కును విస్తరించి.. భారీగా పన్ను ఎగవేతకు పాల్పడ్డారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం వారి ఇళ్లు, ఆఫీసుల్లో అధికారుల సోదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

## పవన్ కల్యాణ్ గారు ఒక్క ఛాన్స్ ఇవ్వండి మరో వీడియో రిలీజ్ చేసిన హర్షవీణ




న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఎమ్మెల్యే, విప్ పదవి లేకుండా శ్రీధర్ మామూలు వ్యక్తి అయి ఉంటే.. అతను తనకు చేసిన ద్రోహానికి ఈ పాటికి అరెస్టై జైల్లో ఉండేవాడని బాధితురాలు హర్షవీణ వాపోయింది. జనసేన విప్ అరవ శ్రీధర్ విషయంలో ఆమె మరో వీడియో విడుదల చేసింది. పదవిలో ఉన్నాడు కాబట్టే అతను ధైర్యంగా బయట తిరుగుతున్నాడని ఆరోపించింది. దీనిని బట్టి చూస్తే.. అందరూ ఈ విషయంపై పాలిటిక్స్ చేస్తున్నట్లు తెలుస్తోందని పేర్కొంది. అధికారాన్ని ఉపయోగించుకుని జరిగిన విషయంపై రాజకీయం చేస్తున్నది అతనేనని, తాను ఎలాంటి పాలిటిక్స్ చేయట్లేదని తెలిపింది. తనకు జరిగిన అన్యాయాన్ని డిప్యూటీసీఎం పవన్ కల్యాణ్ ను కలిసి వివరించాలని, తనకు ఆయనే న్యాయం చేయాలని వీడియోలో వేడుకుంది. ఆయన్ను కలిసేందుకు అనుమతి ఇవ్వాలని కోరింది. ఇతరుల నుంచి మాటలు పడాల్సిన దౌర్భాగ్యం తనకు పట్టలేదని, ఒక్కసారి కలిసే అవకాశం ఇస్తే.. అసలేం జరిగిందో వివరిస్తానని హర్షవీణ తాజా వీడియోలో తెలిపింది.

ఇటీవలే ఈ కేసులో అరవ శ్రీధర్ జనసేన త్రిసభ్య కమిటీ ఎదుట హాజరయ్యారు. తనవద్ద ఉన్న ఆధారాలను వారికి అందించానని, అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ కు ముడిపెట్టి మాట్లాడవద్దని ఆయన కోరారు.

## మున్సిపల్ ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం.. ఎస్ఈసీ ఉత్తర్వులు

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణలో రెండ్రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం క్లస్టర్లవారీగా 9 మంది నోడల్ అధికారులను నియమించింది. ఈ మేరకు TGSEC కార్యదర్శి లింగ్యానాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలపై ఎవరైనా ఫోన్ ద్వారా నోడల్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ నోడల్ అధికారులు అందుబాటులో ఉంటారని, సోమవారం రాత్రి వరకూ అధికారులకు 9247597066 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. నోడల్ అధికారులు ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత నోడల్ అధికారులదేనని స్పష్టం చేశారు.

## ప్రేమ విషయం ఇంట్లో చెప్పిన ప్రేయసి.. ప్రియుడు షాకింగ్ నిర్ణయం

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో మరో షాకింగ్ ఘటన వెలుగుచూసింది. ప్రేమ విషయం ఇంట్లో చెప్పిందన్న కోపంతో ఓ యువకుడు కిరాణా దుకాణానికి నిప్పు పెట్టిన ఘటన విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం మండలం తంతడి గ్రామంలో కలకలం రేపింది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. తంతడి గ్రామానికి చెందిన శేఖర్ అనే యువకుడు ఓ యువతిని ప్రేమించాడు. సంతోషంగా సాగిపోతున్న ప్రేమ జీవితంలో చిన్న గొడవ పెద్దగా మారింది. లక్ష్మి తన ప్రేమ వ్యవహారాన్ని శేఖర్ కుటుంబానికి చెప్పింది. దీంతో శేఖర్ ఆగ్రహానికి గురయ్యాడు. ఈ తరుణంలో తన ప్రేమ వ్యవహారం బయటపెట్టిన లక్ష్మి పై యువకుడు పగ పెంచుకున్నాడు. ఈ క్రమంలో పక్కా ప్లానింగ్‌తో అతని స్నేహితుడితో కలిసి ప్రియురాలి దుకాణాన్ని దహనం చేశాడు. ఈ ఘటన పై బాధితురాలి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నేరం రుజువు కావడంతో నిందితులు ఇద్దరినీ అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో మందు పంపిణీ చేయలేదని.. చేయి కోసుకున్న యువకుడు

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి పిచ్చి పని మరొకటి ఉండదంటూ కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు ఓటర్లను పార్టీలు ఎంతలా దిగజార్చాయో ఇది చూస్తే తెలుస్తుందంటూ మరికొందరు కామెంట్లు పెడుతున్నారు.

మరోవైపు తెలంగాణలోని 32 జిల్లాలలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. 7 కార్పొరేషన్ల పరిధిలోని 414 డివిజన్లకు.. అలాగే 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో విజయమే లక్ష్యంగా పార్టీలన్నీ పావులు కదుపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అటు బీఆర్ఎస్, బీజేపీ నుంచి కూడా ముఖ్యనేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.

## తెలంగాణ రైతులకు శుభవార్త.. రైతు భరోసాకు లైన్ క్లియర్

మొదటి పేజీ తరువాయి



ఫిబ్రవరి 10వ తేదీన ఆర్బీఐ ఈ- వేలం నిర్వహించనుంది. ఈ వేలం ద్వారా 9 వేలకోట్ల రుణం తెలంగాణ ప్రభుత్వ ఖజానాలో జమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాత రైతు భరోసా నిధులు పంపిణీ మొదలుపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఆర్బీఐ రుణం విడుదలైన తర్వాత.. ఆ సొమ్మును ప్రభుత్వం రైతుల బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేసే అవకాశముంది. అయితే బహిరంగ మార్కెట్ నుంచి ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రుణాలను సేకరించలేదు. యాసంగి సీజన్‌లో రైతు భరోసా పంపిణీ కోసమే రుణాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు యాసంగి సీజన్ రైతు భరోసా కోసం ఇప్పటికే రైతుల జాబితా సిద్ధమైంది.

రైతు భరోసా అప్పుడేనా..

మరోవైపు యాసంగి సీజన్ రైతు భరోసా నిధులు ఎప్పుడు విడుదల అవుతాయా అని తెలంగాణ రైతులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల రైతు భరోసా నిధుల విడుదలపై క్లారిటీ ఇచ్చారు. మిర్యాలగూడలో జరిగిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపనకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.. మున్సిపల్ ఎన్నికలు పూర్తైన వెంటనే రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

పార్టీలతో సంబంధం లేకుండా.. ఎలాంటి వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పంటల రుణాల మాఫీ కింద రైతులకు రూ.21 వేలకోట్లు అందించామన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటుగా సన్న వడ్లకు ఐదు వందల రూపాయలు బోనస్ కూడా ఇచ్చామన్నారు.

## త్రీ సిస్టర్స్ ఆత్మహత్య కేసు.. తండ్రే చంపేశాడా? విచారణలో సంచలన నిజాలు

మొదటి పేజీ తరువాయి

ఘటనా స్థలంలో లభించిన సూసైడ్ నోట్ దర్యాప్తులో కీలక మలుపుగా మారింది. ఆ లేఖలో బాలికలు తమ తండ్రిని ఉద్దేశించి మాత్రమే రాశారని, తమ ఇద్దరు తల్లుల (కుమార్ ఇద్దరు భార్యలు) గురించి కనీసం ప్రస్తావించలేదని అధికారులు తెలిపారు. దీన్ని బట్టి వారికి తండ్రిపైనే ఎక్కువ ఎమోషనల్ అటాచ్మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు వారి గది నుంచి 9 పేజీల డైరీని కూడా స్వాధీనం చేసుకున్నారు.

సెల్‌ఫోన్లు లాక్కోవడమే మరణానికి కారణమా?

పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. మొబైల్ ఫోన్లు అందుబాటులో లేకపోవడం బాలికలను తీవ్రమైన మానసిక వేదనకు గురిచేసింది. కొరియన్ యాప్స్, ఆన్‌లైన్ గేమింగ్ మరియు విదేశీ స్నేహితులతో అతిగా గడపటాన్ని గమనించిన తండ్రి కుమార్, వారి ఫోన్లను లాక్కొని అమ్మేశారు. ఆత్మహత్య చేసుకున్న రాత్రి వారు తమ తల్లి ఫోన్ తీసుకున్నప్పటికీ, అందులో వారికి ఇష్టమైన కొరియన్ యాప్స్ లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురైనట్లు ఫోరెన్సిక్ విశ్లేషణలో తేలింది.

రంగంలోకి సైబర్, ఫోరెన్సిక్ బృందాలు

బాలికల ఫోన్లలో ఉన్న డేటాను సేకరించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఆ ఫోన్లను కొన్న వ్యక్తులను ఐఎంఈఐ నంబర్ల ద్వారా గుర్తిస్తున్నారు. మరోవైపు చేతిరాత నమూనాలను, వేలిముద్రలను ల్యాబ్‌కు పంపారు.

అతిగా చదువుల ఒత్తిడి.. తల్లిదండ్రుల నిర్లక్ష్యం?

యూపీ రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు డాక్టర్ బబితా సింగ్ బాధితుల కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. "పిల్లలపై విపరీతమైన చదువుల ఒత్తిడి ఉండటం, తల్లిదండ్రుల నిర్లక్ష్యం ప్రాథమికంగా కనిపిస్తున్నాయి. పిల్లల మానసిక స్థితిని సరైన సమయంలో గుర్తించడంలో కుటుంబం విఫలమైంది" అని అభిప్రాయపడ్డారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆమె ఆదేశించారు. ప్రస్తుతానికి పోలీసులు దీన్ని ఆత్మహత్యగానే పరిగణిస్తున్నారు. ఫోరెన్సిక్, సైబర్ రిపోర్టులు వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి 7 మెటీరియల్స్ దగ్ధం: శిఖాగోయల్

మొదటి పేజీ తరువాయి

ల్యాబ్, ట్రైనింగ్ హాల్‌కు మంటలు వ్యాపించాయని, మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తే సాధ్యపడలేదన్నారు. మొదట ప్రాపర్టీ రూమ్‌లో పొగ, మంటలు చెలరేగాయని ఆ తర్వాత లైబ్రరీ, హెచ్‌ఆర్ డీ రూమ్‌కు వ్యాపించాయని వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అగ్నిప్రమాదం సమయంలో ఎవరున్నారనే దానిపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు.

ఆ కేసుల మెటీరియల్ ఇక్కడ లేదు

అగ్నిప్రమాదం నేపథ్యంలో ఓటుకు నోటు కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసులకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయని జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ ఇచ్చారు. 2024 పంజాగుట్ట పీఎస్ లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో 136 మెటీరియల్స్ ఎఫ్ఎస్ఎల్‌కు వచ్చాయని ఇందులో 7 మెటీరియల్స్ తాజా ప్రమాదంలో కాలిపోయాయని చెప్పారు వీటిని రిట్రైవ్ చేస్తున్నామని మిగతావన్నీ సంబంధింత అధికారులకు అప్పగించామన్నారు. ఇక 2015లో ఏసీబీ నమోదు చేసిన ఓటుకు నోటు కేసుకు సంబంధించిన మెటీరియల్ ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌లో లేదన్నారు. ఈ కేసులో 2015లో రెండు విడతల్లో 16 మెటీరియల్ ఆబ్జెక్టులు ఎఫ్ఎస్ఎల్‌కు అందాయని అదే సంవత్సరం వాటి నివేదికలను ఏసీబీ కోర్టుకు సమర్పించినట్టు చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన 16 వస్తువులు ఇప్పటికే కోర్టుకు తిరిగి అప్పగించినట్టు తెలిపారు.

## కిడ్నాప్ కేసులో మంచు విష్ణుకు నోటీసులు.. అరెస్ట్ తప్పదా?

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): విద్యార్థి సంఘం నాయకుల కిడ్నాప్ కేసులో టాలీవుడ్ నటుడు మంచు విష్ణుకు తిరుచానూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో విచారణకు హాజరవ్వాలని ఆదేశించారు. కాగా మంచు విష్ణు ఇప్పటికే ఫిక్స్ చేసుకున్న షూటింగ్ షెడ్యూల్ కారణంగా 15వ తేదీ తరవాత విచారణకు వస్తానని చెప్పారు. ఇప్పటికే పీఆర్వో సతీష్ సమా మరో 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే మోహన్ బాబుకు ఇంకా నోటీసులు అందలేదని సమాచారం. ఇదిలా ఉంటే తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని నిరసన తెలిపేందుకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్ట్ చేశారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు. కిడ్నాప్ కేసులో ఎఫ్ఐఆర్ పీఆర్వో సతీష్ పేరు ఏ1గా, మంచు విష్ణు పేరు ఏ2గా చేర్చారు. అంతే కాకుండా మోహన్ బాబు పేరును ఏ3గా చేర్చారు. బాధితుల ఫిర్యాదు మేరకు యాజమాన్యం ప్రోద్భలంతోనే కిడ్నాప్ జరిగినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే తనపై నమోదైన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని మోహన్ బాబు ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## సాగర్ కాల్వలోకి దూసుకెళ్లిన కారు.. భార్య మృతి.. లభించని భర్త ఆచూకి..!



న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): అనుమానాస్పద రీతిలో శనివారం సాయంత్రం సాగర్ కాల్వలోకి దూసుకెళ్లిన కారును రెస్క్యూ టీం పోలీసుల సహాయంతో ఎట్టకేలకు ఆదివారం బయటకు తీశారు. ప్రమాద సమయంలో భార్యభర్త ఉండగా, కారు బయటకు తీశాక భార్య పద్మ మృతదేహం మాత్రమే లభ్యమైంది. దీంతో ఇప్పటికే అనుమానాస్పద ప్రమాదంగా వార్త ప్రచారంలో ఉండగా, కారు బయటకు తీశాక ఈ కేసు పోలీసులకు తలనొప్పింగా మారింది. త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామానికి చెందిన తల్లం పుల్లయ్య(63), పద్మ (60), దంపతులు కిరాణా దుకాణం నడిపిస్తూ జీవనం క కొనసాగిస్న?నారు. గత నెలలో వీరు బైక్ వెళుతుండగా, ఓ కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలో హైదరాబాద్ లో చికిత్స పొంది, మిర్యాలగూడలో ఉండే కుమారుడి దగ్గరకు రెండు రోజుల క్రితమే వచ్చారు. శనివారం సాయంత్రం స్వగ్రామానికి బయలు దేరారు. ముకుందాపురం గ్రామానికి రాగానే, అనుమానస్పదరీతిలో సాగర్ ఎడమ కాల్వలోకి దూసుకెళ్లింది. కొన్ని గంటలుగా రెస్క్యూ టీం కష్టపడగా ఎట్టకేలకు క్రెయిన్ సహాయంతో కారును బయటకు తీయగా, అందులో పద్మ మృతదేహం లభించింది. పుల్లయ్య ఆచూకీ లభ్యం కాలేదు. అయితే అతుడు నీటి ఉధృతికి కొట్టుకుపోయాడా.. అసలు కారులో ఉన్నాడా..? లేదంటే కారులో ఏదైనా ఘర్షణ వాతావరణం జరిగిందా అనేది పోలీసుల విచారణలో తేలనుంది.

నిజంగా ప్రమాదమేనా..?

సాగర్ రోడ్డులో ముకుందాపురం గ్రామం నుంచి కంపసాగర్ వెళ్లే దారిలో బ్యాంక్ ఎదుట స్పీడ్ బ్రేకర్లు, మరో 100 మీటర్ల దూరంలో మరో స్పీడ్ బ్రేకర్ ఉంటుంది. అక్కడినుంచి ప్రమాద స్థలి కేవలం 60 మీటర్లు ఉంటుంది. బ్రేకర్లు దాటాక కారు అదుపు తప్పేందుకు అవకాశం ఉండదని, పక్కా ప్రణాలిక ప్రకారమే, డ్రైవర్ కారును కాల్వలో పడేశారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు సంభందించిన ఓ వ్యక్తి ఇన్సూరెన్స్ డబ్బు కోసమే.. కావాలనే ప్రమాదంగా చిత్రీకరిస్తూ హతమార్చారనే మరి కొంతమంది నుంచి సృష్టించిన రూమర్లు చక్కర్లు కొడుతున్నాయి.

# 11వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ జోరు

## పసల మరియన్న, విజయల గెలుపే లక్ష్యంగా ప్రచారం



మోత్కూర్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీలో ఎన్నికల రాజకీయం వేడెక్కింది. ముఖ్యంగా 11వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తన పట్టును నిరూపించుకునేందుకు దూకుడుగా ముందుకు సాగుతోంది. ఈ వార్డు నుంచి పార్టీ బలపరిచిన అభ్యర్థులు పసల మరియన్న – పసల విజయల మద్దతుగా ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పసల మరియన్న మాట్లాడుతూ గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయని గుర్తు చేశారు. "మోత్కూరు పట్టణ రూపురేఖలు మార్చింది బీఆర్ఎస్ పార్టీనే. మున్సిపాలిటీకి నిధుల వరద పారించి, మౌలిక వసతులు కల్పించిన ఘనత మా పార్టీది" అని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా విభాగం పెద్ద సంఖ్యలో పాల్గొని, అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు.

# గెలుపే లక్ష్యంగా 'దొంతోజు శ్రీలత' ఇంటింటి ప్రచారం




మోత్కూర్ , 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దొంతోజు శ్రీలత శ్రీనివాస్ ఆదివారం మున్సిపల్ కేంద్రంలో తన మద్దతుదారులతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి గడపకూ చేరుతూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రచారంలో భాగంగా శ్రీలత శ్రీనివాస్ మాట్లాడుతూ.. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా మరియు సిసి రోడ్ల వంటి మౌలిక వసతుల కల్పనకు తాను అధిక ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని ఓటర్లకు వివరించారు.

హోరెత్తిన నినాదాలు: బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ప్రచారంలో "జై తెలంగాణ.. జై జై బీఆర్ఎస్" అనే నినాదాలతో మున్సిపల్ కేంద్రం మార్మోగింది. వార్డు ప్రజలు ఆమెకు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయడమే లక్ష్యం.. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి

## 1వ వార్డు ఓటర్లను అభ్యర్థించిన చొల్లేటి నరేష్ ఇంటింటి ప్రచారంలో లభిస్తున్న బ్రహ్మరథం





మోత్కూర్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మోత్కూరు: "ప్రజల కష్టసుఖాలు తెలిసిన వాడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా మీ ముందుకు వస్తున్నాను.. నన్ను ఆదరించండి" అని 1వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి చొల్లేటి నరేష్ ఓటర్లను కోరారు. ఆదివారం మోత్కూరు పట్టణంలోని 1వ వార్డులో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి, మహిళలు, వృద్ధులు, యువకుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా చొల్లేటి నరేష్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యావంతుడైన తాను వార్డు సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని, కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే వార్డు రూపురేఖలు మారుస్తానని స్పష్టం చేశారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, ప్రతిరోజూ ఇంటింటికీ వచ్చి చెత్త సేకరించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.పట్టణ ప్రజలను బెంబేలెత్తిస్తున్న కోతుల సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.నిజాయితీగా పనిచేసే వారిని గెలిపిస్తేనే మోత్కూరు పట్టణం రాబోయే ఐదేళ్లలో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది. విజ్ఞులైన ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, భారీ సంఖ్యలో మహిళలు మరియు యువత పాల్గొన్నారు.

# మోత్కూర్ 5వ వార్డులో మార్పు గాలి.. రజిత రెడ్డి ప్రచారానికి ప్రజల బ్రహ్మరథం

## పార్టీ గుర్తు ముఖ్యం కాదు.. ప్రజా సేవే లక్ష్యం: స్వతంత్ర అభ్యర్థి రజిత రెడ్డి



మోత్కూరు, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల వేళ 5వ వార్డులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన మలిపెద్ది రజిత రాంరెడ్డి, సంప్రదాయ రాజకీయాలకు సవాల్ విసురుతూ ఘాటైన ప్రచారంతో ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు.

పార్టీల ఆశ్రయం లేకుండా, కేవలం ప్రజల ఆశీర్వాదమే తన బలం అంటూ రజిత రాంరెడ్డి, ముందుకు సాగుతున్నారు. పార్టీ గుర్తులు కాదు, ప్రజల నమ్మకమే నా గుర్తు" అన్న నినాదంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, వార్డులో నెలకొన్న మౌలిక సమస్యలను నేరుగా ప్రశ్నిస్తున్నారు. 5వ వార్డులో తాగునీటి సమస్య, డ్రైనేజీ అవ్యవస్థ, రోడ్ల దుస్థితి, పారిశుధ్య లోపాలు ఏళ్ల తరబడి పట్టించుకోలేదని ఆమె ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయానికి మాత్రమే కనిపించే నాయకత్వానికి ఇక చరమగీతం పాడాలని ప్రజలను కోరుతున్నారు.

మహిళగా, స్థానికురాలిగా వార్డు సమస్యలను తనకంటే బాగా ఎవరు అర్థం చేసుకోలేరని చెబుతున్న రజిత రాంరెడ్డి, గెలిస్తే మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణలో చూపిస్తానని స్పష్టం చేస్తున్నారు. అవినీతి లేని పాలన, ప్రతి ఇంటికీ సమాన న్యాయం తన లక్ష్యమని ప్రకటించారు. ఇప్పటికే 5వ వార్డులో ఆమెకు అనూహ్యమైన మద్దతు లభిస్తోంది. ఈసారి మార్పు కావాలి అంటూ యువత, మహిళలు ఆమె వెంట నడుస్తుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీల లెక్కలు తప్పేలా, డబ్బు, దర్పం రాజకీయాలను ప్రశ్నించేలా, మోత్కూర్ 5వ వార్డులో మలిపెద్ది రజిత రాంరెడ్డి, పోరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# ఈనెల 12నసార్వత్రిక సమ్మె జయప్రదంచేయండి

## సిఐటియు జిల్లా నాయకులు మోహన్



నర్సింహులపేట, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మండల కేంద్రంలో ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని మండల కేంద్రంలో సిఐటియు జిల్లా నాయకులు గునిగంటి మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ సెంటర్లో.కరపత్రావిష్కరణ నిర్వహించారు సిఐటియు మండల కార్యదర్శి కొనుగోటి యాదగిరి సమ్మెట లలిత శ్రావణి గాడ్ రవి పాల్గొని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక కోడ్లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తూ రిటైర్ అయిన కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కార్మికుల హక్కుల్ని కాలరాయకొండ కనీస వేతనాన్ని 26 వేలుగా ఇవ్వాలని పెన్షన్ పదివేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కార్మికుల హక్కులను నిలబెట్టుకునే విధంగా ఈ జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడం కోసం భవన నిర్మాణ కార్మిక సంఘం అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి అన్ని రంగాల కార్మికులు అఖిల రాజకీయ పక్షాలు వ్యవసాయ కూలీలు రైతులు అన్ని వర్గాల ప్రజలు రాంజీ చట్టాన్ని రద్దుచేసి మాత్మ గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ కేంద్రమే వంద శాతం నిధులు ఇచ్చే విధంగా చూడాలని విద్యుత్ సత్త స్వామి బిల్లును రద్దుచేసి రైతులకు గృహాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కేంద్రంలో కార్పొరేట్కు అనుకూలమైనటువంటి చట్టాలను రద్దు చేయాలి ప్రజల కనుక్కున ఉన్నటువంటి చట్టాలను తిరిగి పునరుద్ధరిస్తూ కార్మిక హక్కుల్ని కాపాడే విధంగా భారత రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి చట్టాలు యధావిధిగా కొనసాగించాలని కోరుతూ ఈ 12న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు ప్రజాతంత్ర వాదులు మద్దతు తెలపాలని అభ్యర్థిస్తున్న చేయాలని ఆయన కోరారు.

# స్నేహం చదువుతో మొదలై సేవగా కొనసాగాలి



గీసుకొండ, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గీసుకొండ హైస్కూల్ ఎస్సెస్సీ 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కొనాయమాకులలోని పి.ఎస్.ఆర్ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని పూర్వ విద్యార్థులను అభినందించారు. సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ విద్యార్థి దశ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఇకపై ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే అందరూ కలిసికట్టుగా సహాయం చేయాలనే సంకల్పంతో సమావేశం ముగిసింది.

# ఆయుష్మాన్ భారత్ పథకం ప్రధాన ఆరోగ్య సంరక్షణ పథకం




కుత్బుల్లాపూర్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మేడ్చల్ మల్కాజ్ గిరి అర్బన్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ బాలాజీ హిల్స్ కాలనీలో ఆయుష్మాన్ భారత్ పథకం భారత ప్రభుత్వం ప్రారంభించిన ఆరోగ్య సంరక్షణ అనే ప్రోగ్రాంలో స్థానిక జిల్లా బిజెపి పార్టీ బిల్డర్ సెల్ అధ్యక్షులు పద్మ ప్రసాద్, ఆధ్వర్యంలో నిర్వహించినరూ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఎస్ మల్లారెడ్డి, మాట్లాడుతూ పద్మా ప్రసాద్, ఎప్పుడు ప్రజల మధ్యల ఉంటూ ప్రజలకు అనునిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నారు ,వారు ఈ అభయ కార్డు ద్వారా పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఇది కేవలం గ్రామీణ ప్రాంతాలను కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా ఉంది ఈ పథకం అని ప్రతి ఒక్కరికి తెలియజేసి వారిని దగ్గరుండి ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేస్తున్నా పద్మా ప్రసాద్ పై ప్రశంసలు కురిపించారు.ఈ పథకం గురించి పద్మా ప్రసాద్ మాటల్లో 2018 సెప్టెంబర్ 23న ప్రారంభించబడింది. దీని లక్ష్యం పేద బలహీన వర్గాలకు ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల వరకు ఆరోగ్య రక్షణ నగదు రహిత చికిత్స ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స 1,949 రకాల చికిత్సలకు వర్తింపు చేస్తుంది అనీ ఆసుపత్రిలో చేరడానికి ముందు పోస్ట్ ఖర్చులకు కవరేజీ రోగనిర్ధారణ పరిశోధనలు, వైద్య పరీక్ష, మందులు,వసతి చికిత్స సమయంలో సంభవించే సమస్యలకు అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు అబయ కార్డుని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలని ప్రెసిడెంట్ సురేష్ బాబు, వీరితో పాటు స్థానిక ఎ ఎన్ ఏమ్ టీచర్లు వి.చంద్రకళ నిజాంపేట్, ప్రగతినగర్ పంచవటి,అపురూప . యం. చేమంత కె టి ఆర్ కాలని,బాలాజీ నగర్,డాక్టర్ కాలనీ.కె.కమల ఫేస్ 1,2,3. ఇందిరమ్మ కాలిని, ఫేస్ 1,2,3 కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవి జాతర మహోత్సవలు







కుత్బుల్లాపూర్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): సూరారం పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవి జాతర సందర్భంగా, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ మున్సిపల్ శాఖలు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పోలీస్, సిబ్బంది అధికారులు గ్రామ ప్రజలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి, సంప్రదాయాలు, సంస్కృతి మనకు ఆత్మగౌరవాన్ని ఇస్తాయి - బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద





కుత్బుల్లాపూర్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): సురారం ప్రాంతంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ కట్టమైసమ్మ తల్లి జాతరలో బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించి, నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థించారు. జాతర నిర్వహణ ఏర్పాట్లపై నిర్వాహకులను అభినందిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మన సంప్రదాయాలు, సంస్కృతి మనకు ఆత్మగౌరవాన్ని ఇస్తాయి. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, వారాల వినోద్, యాది రెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, రాఘవ్ రెడ్డి, బాబు గౌడ్, సాయి గౌడ్, రాజ్ కుమార్, జానకి రామ్, కోలా శ్రీకాంత్, అజయ్, సంపత్, దినేష్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు బౌరంపేట్ శ్రీనివాస్ రెడ్డి, కుంట సిద్ధి రాములు, సమ్మయ్య నేత, గుబ్బాల లక్ష్మినారాయణ, సాయి రామ్ రెడ్డి, ఘనీ, ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

## లవ్ మ్యారేజ్ చేసుకునేవాళ్లకు నా జీవితం గుణపాఠం కావాలి.. అమ్మానాన్న నా చివరిచూపుకు రండి!



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తిరుపతి జిల్లా పుత్తూరు టౌన్ లో వివాహిత తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. కృష్ణానగర్ మూడవ వీధిలో భర్తతో కలిసి నివాసం ఉంటున్న పద్మ తన పిల్లలు తేజ (7), లాస్య(5)తో కలిసి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాగా ఈ కేసులో పోలీసులకు కీలక ఆధారం లభించింది. ఆత్మహత్య చేసుకునే ముందు పద్మ రాసిన సూసైడ్ నోట్ పోలీసులకు లభించింది. సూసైడ్ నోట్ లో తల్లిదండ్రులను ఎదిరించి పెళ్లి చేసుకున్న ప్రతిఒక్కరికీ తన జీవితం గుణపాఠం కావాలని పద్మ పేర్కొంది.

లవ్ మ్యారేజ్ చేసుకున్న పాపానికి ఎన్ని కష్టాలు పడ్డానో నాకు తెలుసు అంటూ రాసుకొచ్చింది. అంతేకాకుండా ఒక అమ్మాయి ఎలాంటి లక్షణాలు తన భర్తలో ఉండకూడదని కోరుకుంటుందో అలాంటి లక్షణాలు అన్నీ తన భర్తలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. ఆయనను చేసుకున్న పాపానికి ఎంత కష్టపడాలో అంత అనుభవించానని తెలిపింది. ఇప్పుడు తన పిల్లలు కూడా అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది.

ఊరంతా అప్పులు చేసి, లోన్లు తీసుకుని నేను తీర్చలేనని అంటే తాను ఏం చేయాలని ప్రశ్నించింది. ఇప్పుడు నువ్వు పనికి వెళ్లకపోయినా, ఎవరితో తిరినా నిన్ను అడిగేవాళ్లు ఉండరు హ్యాపీగా ఉండాలని కోరుకుంది. ఎలాగూ రెండో పెళ్లి చేసుకుంటావని, ఇప్పటికైనా జీవితంలో స్థిరపడిన తరవాతనే పెళ్లి చేసుకో అంటూ పేర్కొంది. అమ్మా నిన్ను ఫేస్ చేసే ధైర్యం నాకు లేదు 8ఏళ్లుగా మిమ్మల్ని చూడలేకపోయాను చివరిసారిగా వచ్చి నన్ను పాప అని పిలవండి, నా పిల్లలను ఒకసారిచూడండి అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.

## రాళ్లతో పగలగొట్టి ఏటీఎం చోరీకి యత్నం... దొంగ అరెస్ట్



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కాకినాడ జిల్లా తుని లో ఎస్బీఐ ఏటీఎం చోరీకి ఓ దుండగుడు యత్నించారు. ఏటీఎం మిషన్‌ను రాళ్లతో పగలగొట్టి నగదు తీసుకెళ్లేందుకు ప్రయత్నంచేశారు. అయితే ఎంత ప్రయత్నం చేసినా డబ్బు బయటకు తీయలేకపోయారు. చేసేదమీ లేక అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ఈ తంతగం అంతా సీసీ ఫుటేజ్‌లో రికార్డు అయింది.

దీంతో విజయవాడ ఎస్బీఐలోని సెంట్రల్ సర్వేలెన్స్ లో దొంగను గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అయితే తునిలో గాలించిన పోలీసులు వెంటనే దొంగను అరెస్ట్ చేశారు. గతంలో ఎక్కడైనా ఏటీఎంలో చోరీ చేశారా..?, మరేమైనా కేసులు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. అనంతరం కోర్టులో ప్రవేశపెడతామని పోలీసులు తెలిపారు. చోరీలకు పాల్పడటం నేరమని, ఎక్కడైనా ఏటీఎం చోరీలకు పాల్పడుతుంటే స్థానికులు వెంటనే తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం.. ఒకరికి తీవ్రగాయాలు



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగింది. నాలుగవ మలుపు వద్ద బుల్లెట్ బైక్ బస్సు కిందకు దూసుకుని వెళ్లింది. ఈ ప్రమాదంలో బైక్ నుజ్జు నుజ్జు కాగా వాహనదారుడి కాలికి తీవ్రగాయం తగిలింది. వెంటనే స్థానికులు అంబులెన్స్ కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం బాధితుడిని రుయా ఆస్పత్రికి తరలించారు. బాధితుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. కొండపై ప్రమాదం జరగటంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు ఇబ్బంది నెలకొనగా బైక్, బస్సును పక్కకు తప్పించారు.

## నామ్ నరేందర్.. కాం సరెండర్.. ప్రధానిపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ప్రధాని మోడీ తీరు 'నామ్ నరేందర్.. కాం సరెండర్' అమెరికా చేతిలో ప్రధాని కీలుబొమ్మ అని ఏపీ కాంగ్రెస్ స్టేట్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదివారం ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. అమెరికాతో జరిగింది గ్రేట్ డీల్ కాదని, ఇండియాకు బ్లాక్ డీల్ అని పేర్కొన్నారు. దేశ రైతాంగానికి, పరిశ్రమల రంగానికి బ్లాక్ డే.. అగ్రరాజ్యం బ్లాక్ మెయిల్ కి తలొగ్గి దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టడం దారుణమని మండిపడ్డారు. ఈ డీల్ దేశ భవిష్యత్ కే పొంచి ఉన్న ప్రమాదం అని హెచ్చరించారు. సున్నా సుంకాలతో భారత మార్కెట్‌ను అమెరికా ఉత్పత్తులు శాసించాయంటే స్వదేశీ ఉత్పత్తులకు ఇది మరణశాసనమేనని చెప్పుకొచ్చారు.

మోడీ చేసిన బ్లాక్ డీల్...

మోడీ చేసిన బ్లాక్ డీల్ మన రూపాయి భవితవ్యాన్ని దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. ఇండియా ఎగుమతులపై అమెరికా సుంకాలు 18 శాతం తగ్గిస్తే, ఆ దేశ దిగుమతులపై మోడీ సుంకాలు సున్నా చేయడం ఏంటి ? అని ప్రశ్నించారు. మన దేశ ఉత్పత్తులపై మొన్నటిదాకా అమెరికా వేసిన పన్నులు కేవలం 5 శాతం లోపే నని పేర్కొన్నారు. 5 నుంచి 50 శాతం పన్నులు పెంచి, అందులో 18 శాతానికి కుదిస్తే ఇండియాకు ప్రయోజనం ఎలా అవుతుంది? మన దేశానికి భారీ లాభం ఎలా చేకూరింది సుంకాలు తగ్గింపుతో భారత్ కి దక్కే ప్రయోజనం కంటే.. సున్నా సుంకాలతో అమెరికాకు మాత్రం 100 శాతం లాభం.. అని తెలిపారు. ఇండియా రైతులకు ఉరి పెట్టి, అమెరికా వ్యవసాయానికి మోడీ గ్రేట్ డీల్ ఇచ్చారని ఆరోపించారు. ట్రంప్ కోసం మేక్ ఇన్ ఇండియా స్లోగన్ కి మోడీ తిలోదకాలు ఇచ్చారని, రష్యా క్రూడ్ ఆయిల్ తీసుకున్నారంటే మళ్ళీ సుంకాలు 50 శాతం పెంచుతామని ట్రంప్ బహిరంగంగా అంటున్నారంటే ఇది బ్లాక్ మెయిల్ కాదా ? ట్రంప్ పెట్టిన భయానికి మోడీ బయటపడ్డారంటే సాగిలపడ్డట్లు అనిపించుకోదా ? అని ప్రశ్నించారు.

మోడీ సరెండర్ అగ్రిమెంట్

'ఇరుదేశాల మధ్య సమతూకంగా చేసుకొనేవి వాణిజ్య ఒప్పందాలు. ఒక దేశానికి నష్టం, మరో దేశానికి లాభం చేసే వాటిని ఒప్పందాలు ఎలా అంటారు అమెరికా ప్రయోజనాల కోసం 75 ఏళ్ల వాణిజ్య ఒప్పందాల చరిత్రను మోడీ తుంగలో తొక్కారు. 50 కోట్ల వ్యవసాయ ఆధారిత కుటుంబాల కన్నా.. మోడీకి అమెరికా ప్రయోజనాలే మిన్న. ఏటా 100 బిలియన్ డాలర్ల దేశ సొమ్మును అమెరికాకు అప్పనంగా కట్టబెట్టే కుట్ర ఇది. భారత ప్రధాని విదేశం ఎదుట లొంగిపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. మోడీ వెంటనే సరెండర్ అగ్రిమెంట్‌ను బయటపెట్టాలి. సున్నా సుంకాలు విధించే రెండు మూడు వస్తువుల గురించి చెప్పడం కాదు.. అమెరికా నుంచి దిగుమతి కాబోయే అన్ని ఉత్పత్తులు, విధించే పన్నుల వివరాలు వెంటనే బయటపెట్టాలి.' అని షర్మిల ట్వీట్‌లో పేర్కొన్నారు.

## 14 ఏళ్ల కుమార్తె, 19 ఏళ్ల కొడుకు.. ప్రియుడితో కలిసి భర్త ని హతమార్చేందుకు కుట్ర



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం విశ్వనాధపురం గ్రామంలో ఆలస్యంగా ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హతమార్చేందుకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. విశ్వనాధపురం గ్రామానికి చెందిన కిర్ల కుమార్‌పై అతని భార్య ఈశ్వరమ్మ, ఆమె ప్రియుడు సారిక తవుడు, తమ్ముడు ఇష్టం పాపారావుతో కలిసి కొడవలితో పీక కోసేందుకు యత్నించినట్లు బాధితుడు ఆరోపించాడు. తీవ్ర గాయాలపాలైన కుమార్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. మొక్కజొన్న పంటకు మందు కొడదామని చెప్పి భర్తను పొలానికి తీసుకెళ్లిన ఈశ్వరమ్మ, అక్కడే ప్రియుడితో కలిసి హత్య చేయాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

అదే సమయంలో అటుగా కొందరు రావడంతో ఈశ్వరమ్మ, ఆమె ప్రియుడు, తమ్ముడు జొన్న పంటలో దాక్కోగా, కుమార్ అక్కడి నుంచి తప్పించుకున్నాడు. గాయాలపాలైన కుమార్ గత రెండు రోజులుగా సాలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. భార్యాభర్తల మధ్య గతంలో రెండు సార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరిగినట్లు బంధువులు చెబుతున్నారు. అలాగే భర్త అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భార్య ఈశ్వరమ్మ భూమిని తన పేరు మీద రాయించుకుంది. ఈ దంపతులకు 14 ఏళ్ల కుమార్తె, 19 ఏళ్ల కుమారుడు ఉన్నారు. ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అంబటి రాంబాబుపై పీటీ వారెంట్



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): సీఎం చంద్రబాబు పై దుర్భాషలాడిన కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇప్పటికే జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆయనపై మరో కేసు నమోదు అయింది. ప్రభుత్వ పీపీపీ విధానాన్ని నిరసిస్తూ నవంబర్ 12న చేపట్టిన ధర్నాలో బారికేడ్లను తోసుకుంటూ వెళ్లినందుకు మాజీ మంత్రి అంబటిపై గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. ఈ కేసుకు సంబంధించి అంబటిని కోర్టులో ప్రవేశపెట్టేందుకు పోలీసులు పీటీవారెంట్‌ను దాఖలు చేశారు. ఈ నెల 11న ఆయనను కోర్టులో ప్రవేశపెట్టాలని పీటీ వారెంట్‌లో పోలీసుల కోరారు. ఈ పిటిషన్‌పై కోర్టు సోమవారం తీర్పు వెల్లడించనుంది. ఈ మేరకు రాజమండ్రి జైలులో ఉన్న ఆయనను కోర్టుకు తీసుకురానున్నారు. మరోవైపు చంద్రబాబును దూషించిన కేసులో మరింత విచారణ చేపట్టేందుకు అంబటిని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పైనా సోమవారం మొబైల్ కోర్టు తీర్పు ఇవ్వనుంది.

## ఏపీకి కేంద్ర బడ్జెట్ కేటాయింపులు.. వివరించిన కేంద్రమంత్రి పెమ్మసాని



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కేంద్ర బడ్జెట్ 2026లో ఏపీకి కేటాయించిన నిధుల గురించి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరణ ఇచ్చారు. విశాఖ కాకతీయ ఫంక్షన్ హాల్ లో ఆయన కేంద్రబడ్జెట్ ను విశ్లేషించారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీకి బడ్జెట్ లో రూ.40 వేల కోట్లను కేటాయించినట్లు చెప్పారు. అలాగే ఖనిజాల వెలికితీత, వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి నిధులు కేటాయించామని తెలిపారు. కేంద్ర బడ్జెట్ ద్వారా ఏపీకి లబ్ధి చేకూరుతుందన్నారు. ఏపీలోని రైల్వే ప్రాజెక్టులకు రూ.10 వేల కోట్లు కేటాయించడంతో పాటు.. రాష్ట్రం మీదుగా హైస్పీడ్ రైల్వేలైన్ వస్తుందన్నారు. నరేగా ద్వారా రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల నిధులను తీసుకొచ్చామని తెలిపారు.

కాగా.. నిన్న ఉద్ధండరాయునిపాలెంలో క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కీలక వ్యాఖ్యలు చేశారు. మరో దశాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా క్వాంటమ్ కంప్యూటింగ్ పై భారీ పోటీ ఉంటుందని, ఇది బిలియన్ డాలర్ల సంపదను సృష్టించే రంగంగా మారుతుందన్నారు. నేషనల్ క్వాంటమ్ మిషన్ కింద రూ.6 వేల కోట్ల పెట్టుబడులు, స్టార్టప్ వ్యవస్థ విస్తరణ, సాంకేతిక విద్యాసంస్థల పెరుగుదల దేశ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయన్నారు.

## చిత్తూరులో ఏనుగులు, నంద్యాలలో చిరుత.. రాష్ట్రంలో ప్రజలను వణికిస్తోన్న అడవిజంతువులు



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏపీలో అడవి జంతువులు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. జనావాసాల్లోకి జంతువులు రావడంతో ప్రజలు భయపడిపోతున్నారు. తాజాగా చిత్తూరు జిల్లాలో ఏనుగులు హల్ చల్ చేశాయి. తిమ్మసముద్రం-బుడ్డమాను చెరువు సమీపంలో ఏనుగులు సంచరిస్తూ కనిపించాయి. రెండు ఏనుగులు కనిపించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరోవైపు నంద్యాల జిల్లాలో చిరుత పులి సంచరిస్తోంది. వెలుగోడు రిజర్వాయర్ పంప్ హౌస్ సమీపంలో నెమలిని వెంటాడుతుండగా స్థానికులు చిరుతను ఫోటో తీశారు. దీంతో మత్స్యకారులు ఆ వైపు వెళ్లాలంటే భయపడిపోతున్నారు.

మొన్న పెద్దపులి

ఇదిలా ఉంటే రెండు రోజుల క్రితం తూర్పుగోదావరి జిల్లాలో ఏకంగా పెద్దపులి హల్ చల్ చేసింది. కూర్మాపురం అనే గ్రామంలోకి పులి రాగా ఓ పాడుబడిన ఇంట్లోకి ప్రవేశించింది. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరుకున్న అటవీశాఖ అధికారులు స్పెషల్ టీమ్స్ సహాయంతో మత్తు ఇంజెక్షన్ ఇచ్చి దానిని పట్టుకున్నారు. అనంతరం దానిని జూ పార్క్ కు తరలించారు. ఇలా అడవి జంతువులు గ్రామాల్లోకి, ఇళ్లకు వద్దకు రావడంతో ప్రజలు భయపడిపోతున్నారు. ఫారెస్ట్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జంతువులను రక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చెబుతున్నారు.

# నాలుగు లేబర్ కోడులు రద్దయ్యే వరకు కార్మిక పోరాటం ఆగదు

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్



గీసుకొండ, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆల్ ట్రేడ్ యూనియన్ల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ పిలుపునిచ్చారు. గీసుకొండ మండల కేంద్రంలో నిర్వహించిన సిఐటియు మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులు, విద్యుత్ సవరణ చట్టం-2025, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి ప్రమాదకర నిర్ణయాలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ కార్మికులు, ఉద్యోగులు, రైతులు, ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకమని విమర్శించారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించడం కార్మిక వ్యతిరేక ధోరణికి నిదర్శనమని పేర్కొన్నారు. మేడే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పనిదిన హక్కును కబళించేలా ఈ లేబర్ కోడులు ఉన్నాయని, ఇవి పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రూపొందించబడినవని అన్నారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్దఎత్తున సమ్మెలో పాల్గొని ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తోగిటి బ్రహ్మాచారి, చిన్నగారి ప్రకాష్, కోట దేవయ్య, మంద రాజు, కోట సంతోష్, చిన్నగారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి సందర్భంగా దళిత సంఘాల ఐక్యవేదిక కుత్బుల్లాపూర్ 307 సంగం చైర్మన్ మంగ రామచంద్ర




కుత్బుల్లాపూర్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి సందర్భంగా దళిత సంఘాల ఐక్యవేదిక కుత్బుల్లాపూర్ 307 సంగం చైర్మన్ మంగ రామచంద్ర, ఆధ్వర్యంలో సూరారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రావు, భవనంలో జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమంలో సంఘం మాజీ చైర్మన్ కే కిషన్ రావు, మేకల ఎల్లయ్య కాక, మద్దెల సత్యనారాయణ, గట్టు అశోక్, కోశాధికారి జీజే రత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్యాంగం అంజన్న, మేకల సత్యనారాయణ, బాలయ్య, డేవిడ్, వై ప్రభు, మహిళా విభాగం చైర్మన్ ఎస్తేరు రాణి, మెట్టుగాని కూడా శ్రీనివాస్, బుడగ జంగం నరసింహ,రామకృష్ణ, గజ్వేల్ రమేష్, రాజు, ఎల్లన్న, పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో పెట్టాలని అప్పుడే రమాబాయి కి అంబేద్కర్ కి నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులందరూ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లిలో రామరాజు కాటన్ నూతన షోరూం ప్రారంభ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.ఎల్పీ. విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి ప్రాంతంలో జాలీ శ్రీనివాస్, ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన “రామరాజు కాటన్ షోరూం” ను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఇలాంటి వ్యాపార సంస్థలు ప్రారంభమవడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో పెట్టుబడులు పెరగడం వల్ల ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు,రాఘవేంద్రరావు, సుజాత, బొర్రా దేవి చందు, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు బొబ్బా శ్రీనివాస్, సాంబశివ రెడ్డి, శ్రీకర్ గుప్తా, జశ్వంత్, స్వామి, ప్రదీప్, వైయస్సార్, నరసింహా రాజు, ప్రసాద్, మెహబూబ్, ఆనంద్ రెడ్డి, మహిళా నాయకులు లలిత, కృష్ణ మంజరి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాకి చెందిన హుస్సేన్ ఖాన్, కోల్ కత్తా రెండవ ఎన్.ఏ.ఎఫ్, నేషనల్ లెవెల్ సెలూన్ జాతీయస్థాయి జడ్జిగా నియామకం




ఖమ్మం,08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ప్రముఖ ఫోటోగ్రాఫర్ హుస్సేన్ ఖాన్, ఏ.ఎఫ్.ఐ.ఏ.పి, ఈ.ఎఫ్.ఐ.పి, ఏ.ఎఫ్.ఐ.పి. హానర్ ఈ.ఎస్.యు.పి.ఎ. ఇది మనకి తెలిసిన పేరే ఎన్నో అవార్డులు ఎన్నో రివార్డులు, 600 పైగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో గోల్డ్ మెడల్స్, ఆర్ట్ ఫోటోగ్రఫీలో 18 కి పైగా జాతీయ అంతర్జాతీయ వర్క్ షాప్ నిర్వహించి, ఆర్ట్ ఫోటోగ్రఫీలో రెండు రాష్ట్రాల్లో ఎంతోమందిని, ప్రపంచానికి పరిచయాన్ని చేసారు. ఖమ్మం జిల్లాకి మొట్టమొదటి ఏ.ఎఫ్.ఐ.ఏ.పి అంతర్జాతీయ హానర్ సాధించడంలో తనే ముందున్నారు. ఇప్పుడు మళ్లీ జిల్లాకి మరో పేరు తీసుకొచ్చి పెట్టారు. రెండవ ఎన్.ఏ.ఎఫ్ నేషనల్ లెవెల్ సెలూన్ కోల్ కత్తా సంస్థ వారు, జాతీయస్థాయిలో ఆయన్ని జడ్జిగా నియమించారు. ఫోటోగ్రఫీ కాంపిటీషన్ లో ఇంత ఘనత సాధించటం అనేది జిల్లాలోని ఫస్ట్ టైం, ఇది సాధించడం అనేది నిజంగా ఖమ్మం జిల్లాకే గర్వకారణం. జిల్లా ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలి, మీరు ఇంకెన్నో అవార్డు రివార్డు సాధించాలి, ఇలా జాతీయస్థాయి కాదు అంతర్జాతీయ స్థాయిలో కూడా మీరు జడ్జిమెంట్ చేయాలి అని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ సందర్భంగా ఖమ్మం టౌన్ మరియు జిల్లా ఫోటోగ్రఫీ సభ్యులు హుస్సేన్ ఖాన్ కి, శుభాకాంక్షలు తెలియజేసారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అధ్యక్షులు మారగాని వెంకట్, మాజీ అధ్యక్షులు నాగరాజు, దేవర టౌన్ అధ్యక్షులు మేఘన శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కమటం రఘు, తిరుపతిరావు, సుధాకర్, రీల్స్ ఉపేందర్, సీనియర్ ఫోటోగ్రాఫర్ సి.ఎన్.సి శ్రీనివాస్ ఏపీ క్రియేషన్స్ అశోక్, హెచ్.కె గ్రూప్ సభ్యులు మరియు తోటి మిత్రులు ఉన్నారు.

# క్రాంతి న్యూస్ టీవీ నూతన సంవత్సర క్యాలెండర్ ను, ఆవిష్కరించిన, టీ.జీ.బీ.ఇ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కోశాధికారులు.



ఖమ్మం, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): క్రాంతి న్యూస్ టివి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన, తెలంగాణ గోర్ బంజార ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభనాయక్ మరియు రాష్ట్ర కోశాధికారి ధారావత్ రాములు నాయక్, అనంతరం మాట్లాడుతూ, మొదటగా మా గోర్ బంజార ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులకు ఈ ఫిబ్రవరి నెలలో వచ్చే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసారు. మా తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, మేము చేసే ప్రతి కార్యక్రమాలను, ప్రచురించి, ప్రతి ఉద్యోగికి చేరువయ్యేలా చేస్తూ,మా గోర్ బంజార ఫెడరేషన్ సభ్యుల సమస్యలను, మా దృష్టికి తీసుకువస్తూ, వాటిని మేము పరిష్కరించేలా చేస్తున్న, క్రాంతి న్యూస్ టీవీ యాజమాన్యానికి అభినందనలు తెలియజేసారు. అలాగే క్రాంతి న్యూస్ టీవీ ప్రజా సమస్యలను, ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్తూ, ప్రభుత్వ పథకాలను కూడా ప్రజలకు తెలియపరుస్తూ, ప్రజా చైతన్యానికి తోడ్పాటు అవుతూ, సామాన్య ప్రజల మన్ననలను పొందుతూ, ముందుకు సాగుతుందని అన్నారు. మీ న్యూస్ ఛానెల్ ఎల్లప్పుడూ ప్రజల గొంతుకగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ తోడుపాటు అందిస్తూ, ముందుకు సాగాలని పేర్కొన్నారు.

# డ్రైనేజి సమస్య పరిష్కరించిన కాంగ్రెస్ నాయకుకు జిల్లా గణేష్ నేత



ఆల్విన్ కాలనీ, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): డివిజన్ పరిధిలోగల మహావీర్ నగర్ లోని డ్రైనేజి సమస్య స్థానిక శాసనసభ సభ్యులు పీఏసీ ఛైర్మన్ గాంధీ కు పిర్యాదు చేయగా ఆయన ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ యూ జి డి అధికారుల సమనవ్యాంతో మ్యాంహోల్ లో పేరుకుపోయిన సిల్ట్ మొత్తం తొలగించి సమస్యని పరిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఏ సమస్యఅయిన మా దృష్టికి గాని లేక మా నాయకుల దృష్టికి తీసుకు వచ్చినచో కచ్చితంగా ఆ సమస్య అరిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటామని జిల్లా గణేష్ నేత అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లేష్ హరీష్ కృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




ఆల్విన్ కాలనీ, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జగద్గిరిగుట్ట అంజయ్య నగర్ కు చెందిన వరలక్ష్మి మనవరాలు మాన్యవిక జన్మదిన శుభసందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిధిగా అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వైద్య శిబిరాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.పి, షుగర్ వంటి అన్ని జనరల్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వెంకటేశం గౌడ్, శంకర్, దినేష్ కుమార్, ఆనంద్, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల ప్రచారంలో ఈటెల రాజేందర్



స్టేషన్ ఘనపూర్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో బీజేపీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థుల ప్రచారంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివునిపల్లి వివేకానంద చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు.ఉచిత బస్సు ప్రయాణం తప్ప మరో పథకం అమలు కాలేదని,కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని తెలిపారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం నిలిచిపోయిందని విమర్శించారు.ప్రస్తుతం ప్రజలకు అందుతున్న పింఛన్లు,సంక్షేమ పథకాలు అన్నీ కేంద్ర ప్రభుత్వవేనని,రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు.అటువంటి ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేయడం కంటే, ప్రజల కోసం పనిచేసే బీజేపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని ఈటెల

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం/ఏదులాపురం, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఐదు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచే విధంగా, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినది మొదలు ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదేవిధంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపాలని, తెలియజేశారు. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మీ పథకాల అమలును గురించి వివరించడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడానికి ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని కోరారు. నిరుపేదలకు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు తదితర అభివృద్ధి పనులు సాధిస్తున్న పురోగతిని, ప్రజలలోకి విరివిగా వివరించాలని, తద్వారా మున్సిపాలిటీల లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను ఎన్నుకోవాలని, అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పీ.సీ.సీ స్క్రీనింగ్ కమిటీ ప్రజాబలం ఉన్న అభ్యర్థులను ఎంపిక చేసిందని అన్నారు. ప్రస్తుతం ఆయనకు రాష్ట్రంలో పి.సి.సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మరియు సహచర మంత్రి ఆధ్వర్యంలో ప్రజాపాలన నడుపుతున్నారని, క్షేత్ర స్థాయిలో కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే సేవ చేయాలనే తపన ఉన్న నాయకులన్నీ ఎన్నుకోవాలని సూచించారు. పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ, సజావుగా ఎన్నికలు జరిగేలా అధికారులకు సహకరిస్తూ, మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని, ఆదేశించారు. అదే విధంగా కాంగ్రెస్ శ్రేణులు అందరు కలిసి కట్టుగా గెలుపే లక్ష్యంగా కృషి సల్పాలని, అభ్యర్థుల విజయానికి పాటు పడాలని అన్నారు. పార్టీ లైన్ దాటవద్దని చింపాటి పొరపొచ్చాలు ఉంటే అంతర్గతంగా మాట్లాడుకుందామని, అందరం కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని అన్నారు.

## జంక్ ఫుడ్ తీసుకోవడం అంటే పొగతాగడంతో సమానమే.. హార్వర్డ్ అధ్యయనంలో వెల్లడి



హెల్త్ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్న అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్ (యూపిఎఫ్ఎస్)ను సిగరెట్ల మాదిరిగానే కఠినంగా నియంత్రించాలని తాజా అకడమిక్ అధ్యయనం సూచించింది. హార్వర్డ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మిషిగన్, డ్యూక్ యూనివర్సిటీలకు చెందిన పరిశోధకులు సంయుక్తంగా నిర్వహించిన ఈ అధ్యయనం తాలూకు వివరాలను ఇటీవలే ఆరోగ్య రంగానికి చెందిన ప్రతిష్ఠాత్మక జర్నల్ ది మిల్‌బ్యాంక్ క్వార్టర్లీలో ప్రచురించారు. ఈ అధ్యయనం ప్రకారం అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్, పొగాకు ఉత్పత్తుల మధ్య ఆశ్చర్యకరమైన పోలికలు ఉన్నట్లు గుర్తించారు. సాఫ్ట్ డ్రింక్స్, ప్యాకేజ్డ్ స్నాక్స్, బిస్కెట్లు, చిప్స్ వంటి పారిశ్రామికంగా తయారయ్యే ఆహారాలు కృత్రిమ రుచులు, రంగులు, ఎమల్సిఫైయర్లు, ప్రిజర్వేటివ్‌లతో నిండి ఉంటాయని పరిశోధకులు తెలిపారు. ఇవి ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా వినియోగంలో ఉన్నాయని హెచ్చరించారు.

**ఉద్దేశపూర్వకంగా యూపిఎఫ్ఎస్ డిజైన్..**

పొగాకు ఉత్పత్తుల మాదిరిగానే యూపిఎఫ్ఎస్ ను కూడా మళ్లీ మళ్లీ తినేలా ఉద్దేశపూర్వకంగా డిజైన్ చేస్తున్నారని అధ్యయనం పేర్కొంది. రుచి, ఆకారం, రంగు ఆకర్షణీయంగా ఉండేలా పలు రసాయన సమ్మేళనాలను ఉపయోగించి ఆయా పదార్థాలను తయారు చేస్తున్నారని తేల్చారు. ఇవి మెదడులోని పలు భాగాలను ఉత్తేజ పరుస్తాయని, దీంతో ఆయా ఆహారాలను తినాలనే కోరిక లేదా, అలవాటు పెరుగుతుందని అన్నారు. ఈ క్రమంలోనే యూపిఎఫ్ఎస్ ను ప్రజలు అధికంగా తీసుకుంటున్నారని తెలిపారు. వారు అలా వాటిని అధికంగా తీసుకునేలా తయారీదారులు వాటిని తయారు చేస్తున్నారని పరిశోధకులు విశ్లేషించారు. కాగా మార్కెటింగ్ విధానాలపైనా ఈ అధ్యయనం తీవ్ర విమర్శలు చేసింది. లో ఫ్యాట్, షుగర్ ఫ్రీ వంటి లేబుళ్లను వినియోగదారులను తప్పుదోవ పట్టించే ప్రకటనలుగా పేర్కొంది. 1950లలో సిగరెట్ ఫిల్టర్లను సేఫ్ గా ప్రచారం చేసిన తీరుతో ఇవి చాలా సమానమని పోల్చిచెప్పింది. అవి ఆరోగ్యానికి పెద్దగా రక్షణ ఇవ్వకపోయినా, భద్రతా భావన కల్పించినట్లేనని అన్నారు.

**యూపిఎఫ్ఎస్ పై నియంత్రణ అవసరం..**

ఈ అధ్యయనానికి సహ రచయిత, యూనివర్సిటీ ఆఫ్ మిషిగన్ ప్రొఫెసర్ అయిన ఆష్లే గేర్‌హార్డ్ తన రోగులు ఆహార కోరికలను నికోటిన్ వ్యసనంతో పోల్చుతూ వివరిస్తారని తెలిపారు. కొందరు మాజీ ధూమపాన ప్రియులు సిగరెట్లను మానేసిన తర్వాత ఫిజీ డ్రింక్స్, చక్కెర అధికంగా ఉండే స్నాక్స్‌కు అలవాటు పడినట్లు చెప్పారని ఆమె వెల్లడించారు. ఆహారం జీవనానికి అవసరం, పొగాకు అవసరం కాదు. అయినా ఇదే కారణంగా యూపిఎఫ్ఎస్ నియంత్రణ మరింత అత్యవసరమని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ఆధునిక ఆహార వాతావరణంలో హానికరమైన ఆహారాలను పూర్తిగా తప్పించుకోవడం సాధ్యం కాదని, అందుకే ప్రభుత్వ జోక్యం అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పొగాకు నియంత్రణ విధానాల నుంచి పాఠాలు తీసుకుని, కఠినమైన మార్కెటింగ్ పరిమితులు, చట్టపరమైన చర్యలు, పరిశ్రమ బాధ్యత పెంపు వంటి చర్యలు తీసుకోవాలని అధ్యయనం పిలుపునిచ్చింది.

**ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజారోగ్య నేతలు..**

అయితే, కొంతమంది నిపుణులు జాగ్రత్తలు సూచించారు. క్వాడ్రం ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన మార్టిన్ వారెన్ యూపిఎఫ్ఎస్ ప్రభావాలను నికోటిన్ వ్యసనంతో పూర్తిగా పోల్చడం అతిశయోక్తి కావచ్చని అన్నారు. యూపిఎఫ్ఎస్ ఆరోగ్యానికి హానికరం కావడం, అవి ఆరోగ్యకరమైన ఆహారాన్ని భర్తీ చేయడమే ప్రధాన కారణం కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా ఆఫ్రికా దేశాల్లో ప్రజారోగ్య నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూపిఎఫ్ఎస్ వినియోగం పెరుగుతుండటంతో, నాన్-కమ్యూనికబుల్ వ్యాధులు విస్తరిస్తున్నాయని, ఇది ఆరోగ్య వ్యవస్థలపై పెనుభారంగా మారుతోందని వారు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహారాలపై సిగరెట్ల స్థాయిలో నియంత్రణ అవసరమా? అన్న చర్చను ఈ అధ్యయనం గ్లోబల్ స్థాయిలో మరింత విస్తృతం చేసిందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే యూపిఎఫ్ఎస్ పై ప్రభుత్వాలు ఎలాంటి చర్యలను తీసుకుంటాయో వేచి చూస్తే తెలుస్తుంది.

## ఉదయాన్నే పరగడుపునే గోరు వెచ్చని నీటిని తాగుతున్నారా..? అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే..!



హెల్త్ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నీరు మన శరీరానికి ఎంతో అవసరమన్న సంగతి మనందరికీ తెలిసిందే. శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు, రక్తప్రసరణకు, జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేయడానికి, శరీర జీవక్రియలకు నీరు ఎంతో అవసరం. రోజూ 8 నుండి 9 గ్లాసుల నీటిని తప్పకుండా మనం తాగాల్సిందే. అలాగే రోజూ మనం నీటిని తాగుతున్నప్పటికీ ఉదయం పూట ఖాళీ కడుపుతో గోరు వెచ్చని నీటిని తీసుకోవడం వల్ల మనకు మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయి. ఇలా గోరు వెచ్చని నీటిని ఉదయం పూట తాగడం అందరికీ అలవాటుగా మారుతుందని కూడా చెప్పవచ్చు. ఉదయం పూట నీటిని తాగడం వల్ల అజీర్తి సమస్య తగ్గుతుందని చాలా మంది భావిస్తుంటారు. అయితే ఉదయం పూట ఖాళీ కడుపుతో గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల నిజంగానే అజీర్ణ సమస్య తగ్గుతుందా.. ఇలా నీటిని తీసుకోవడం వల్ల శరీరానికి మేలు కలుగుతుందా.. ఇది అందరికీ ప్రయోజనకరంగా ఉంటుందా.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో.. తెలుసుకుందాం.

**జీర్ణక్రియకు..**

ఉదయం పూట ఖాళీ కడుపుతో గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల జీర్ణక్రియకు సహజ ఉద్దీపనగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల ఆహారం సమర్థవంతంగా విచ్ఛినం అవుతుంది. గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల పేగులకు రక్తప్రవాహం పెరుగుతుంది. జీర్ణక్రియ వేగంగా జరుగుతుంది. గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. కనుక ఉదయం పూట గోరువెచ్చని నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు తెలియజేస్తున్నారు. అయితే మనం నీటిని తీసుకునే ఉష్ణోగ్రత, సమయం కూడా వీటిపై ఆధారపడి ఉంటాయని వారు చెబుతున్నారు. 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కలిగిన నీటిని పొట్ట చలనశీలత కోసం తీసుకోవడం మంచిది. 50 నుండి 60 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కలిగిన నీటిని గ్యాస్, ఉబ్బరం, అజీర్తి వంటి లక్షణాలను తగ్గించడానికి తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. కనుక ఉదయం తాగే నీరు 50 డిగ్రీల నుండి 60 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత మధ్య ఉండేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.


**కిడ్నీల ఆరోగ్యానికి..**

ఇక ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తీసుకోవడం వల్ల మనం తీసుకునే అల్పాహారం మరింత సమర్థవంతంగా విచ్ఛినం అవుతుంది. ఆమ్లత్వం తగ్గుతుంది. ఖాళీ కడుపుతో నీటిని తాగడం వల్ల ప్రేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. దీంతో మలబద్ధకం సమస్య తగ్గుతుంది. గోరువెచ్చని నీటిని తాగడం వల్ల మూత్రపిండాలు వ్యర్థాలను సమర్థవంతంగా బయటకు పంపిస్తాయి. శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. అంతేకాకుండా వేడి నీటిని తాగడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. అవయవాలకు ఆక్సిజన్ మరింత సమర్థవంతంగా అందుతుంది. వేడి నీటిని తాగడం వల్ల మనం సులభంగా బరువు కూడా తగ్గవచ్చు. ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల శరీరంలో జీవక్రియల వేగం పెరుగుతుంది. నిల్వ ఉన్న కొవ్వు వేగంగా కరుగుతుంది. క్యాలరీలు ఎక్కువగా ఖర్చు అవుతాయి. తద్వారా మనం వేగంగా బరువు తగ్గవచ్చు.

**బాగా వేడిగా ఉన్న నీటిని తాగితే..**

ఉదయం పూట వేడి నీటిని తాగడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మనం తాగే నీరు 60 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడి లేకుండా చూసుకోవాలి. ఎక్కువ వేడి ఉన్న నీటిని తాగడం వల్ల నాలుక సున్నితమైన పొర దెబ్బతింటుంది. దంతాలపైఉండే ఎనామిల్ కాలక్రమేణా బలహీనపడుతుంది. వేడి నీరు కొందరిలో యాసిడ్ రిఫ్లెక్స్ ను పెంచుతుంది. అంతేకాకుండా వేడి నీటిని తాగడం వల్ల గొంతు చికాకు, బొంగురు గొంతు, గొంతు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంది. ఖాళీ కడుపుతో తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తాగడం వల్ల రక్తంలో సోడియం స్థాయిలు పలుచగా అవుతాయి. దీంతో వికారం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. ఉదయం పూట గోరు వెచ్చని నీరు తాగడం వల్ల శరీరానికి, జీర్ణ వ్యవస్థకు మంచిదే అయినప్పటికీ నీటిని తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలను కూడా దృష్టిలో ఉంచుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

KR TV క్రాంతి
సోమవారం 09 ఫిబ్రవరి 2026



# క్రీడలు

epaper.krtvnews.com



## భారత్- పాక్ మ్యాచ్‌పై అనిశ్చితి..

### ఐసీసీకి, పాకిస్తాన్‌కి ఎంత నష్టం జరగనుందంటే..?




స్పోర్ట్స్ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఫిబ్రవరి 15వ తేదీన జరగాల్సిన భారత్- పాకిస్థాన్ టీ20 వరల్డ్‌కప్ 2026 మ్యాచ్ జరుగుతుందా? అన్న ప్రశ్నకు ఇంకా స్పష్టమైన సమాధానం దొరకలేదు. టోర్నమెంట్ ఫిబ్రవరి 7వ తేదీ నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా ప్రారంభమైనప్పటికీ, ఈ మ్యాచ్‌కు సంబంధించిన ఆఫ్-ఫీల్డ్ డ్రామా మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. పాక్ ప్రభుత్వం భారత్‌తో మ్యాచ్ ఆడబోమని ప్రకటించడంతో.. ఆ దేశ క్రికెట్ బోర్డు (పీసీబీ) అధికారికంగా ఐసీసీకి లేఖ రాసింది. ఫిబ్రవరి 15న టీమిండియాతో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరిస్తామని స్పష్టం చేస్తూ, 'ఫోర్స్ మేజర్' క్లాజ్‌ను ప్రస్తావించింది. అయితే, మిగతా మ్యాచ్‌ల్లో పాల్గొంటామని పేర్కొనడం గమనార్హం.

పాక్ కి ఐసీసీ కౌంటర్: పీసీబీ నుంచి అధికారిక సమాచారాన్ని అందుకున్న అంతర్జాతీయ క్రికెట్ బోర్డు.. ఈ అంశాన్ని అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తోంది. గతంలో ఇలాంటి సున్నితమైన పరిస్థితులను ఎలా ఎదుర్కొందో అదే విధానాన్ని అనుసరిస్తూ, ఘర్షణకు బదులుగా చర్చల ద్వారా పరిష్కారం వెతుకుతోంది. టోర్నీ గౌరవాన్ని, ఆటగాళ్ల భద్రత, అభిమానుల ఆసక్తి, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతోంది. అయితే, పిసిబి 'ఫోర్స్ మేజర్' క్లాజ్‌ను ఎందుకు కేవలం ఒక్క మ్యాచ్‌కే వర్తింపజేస్తుందో వివరించాలని ఐసీసీ కోరింది. భారత్ మ్యాచ్‌ను మాత్రమే బహిష్కరించి, మిగతా మ్యాచ్‌లు ఆడటానికి కారణాలు ఏమిటి? సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలించారా? ప్రభుత్వంతో మినహాయింపులపై చర్చించారా? లాంటి ప్రశ్నలను ఐసీసీ సంధించింది. ఈ నేపథ్యంలో పిసిబి మళ్లీ ఐసీసీతో చర్చలకు సిద్ధమైంది. ప్రస్తుతం రెండు సంస్థల మధ్య నిర్మాణాత్మకంగా చర్చలు కొనసాగుతున్నాయని ఐసీసీ వర్గాలు పేర్కొంటున్నాయి.

రాజకీయ కోణం: పాకిస్థాన్ ప్రభుత్వం తొలుత సోషల్ మీడియా ద్వారా బహిష్కరణ ప్రకటన చేయగా, పీసీబీ అధికారికంగా ఐసీసీకి లేఖ రాయడంలో ఆలస్యం చేసింది. ఈలోపు ఊహాగానాలు జోరుగా కొనసాగాయి. గత వారం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా సర్కార్ నిర్ణయాన్ని పునరుద్ఘాటించడంతో ఈ అంశం రాజకీయ రంగు పులుముకుంది.

ఫోర్స్ మేజర్ అంటే ఏమిటి?: ఫోర్స్ మేజర్ అనేది యుద్ధాలు, ప్రకృతి విపత్తులు, సర్కార్ ఆదేశాలు లాంటి అనివార్య పరిస్థితుల కారణంగా ఒప్పంద బాధ్యతలను నిర్వర్తించలేని సందర్భాల్లో ఉపయోగించే నిబంధన.. దీనిని వర్తింపజేయాలంటే, ఆ పరిస్థితి పూర్తిగా పరిస్థితులు గందరగోళంగా ఉన్నప్పుడు, సమస్యలను పరిష్కరించలేనప్పుడు మాత్రమే దీన్ని ఉపయోగిస్తారు. తప్పుగా ఈ క్లాజ్‌ను ఉపయోగిస్తే, భారీ నష్టపరిహారం, శిక్షలు, ఒప్పంద ఉల్లంఘన కేసులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ విషయం గురించి పాకిస్థన్ క్రికెట్ బోర్డుకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం.

బహిష్కరణతో నష్టం ఎంత?: భారత్- పాకిస్థాన్ వరల్డ్‌కప్ మ్యాచ్ ద్వారా సుమారు రూ. 2,200 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా. ఒకవేళా, పాకిస్థాన్ మ్యాచ్ ఆడకపోతే.. ఐసీసీతో పాటు భారత్ మీడియా హక్కుల సంస్థ జియోస్టార్‌కు భారీ నష్టం వాటిల్లనుంది. ఇప్పటికే ఐసీసీతో 3 బిలియన్ డాలర్ల ఒప్పందాన్ని పునఃసమీక్షించే ప్రయత్నాల్లో ఉన్న జియోస్టార్‌కు ఇది భారీ షాక్ అని చెప్పాలి. ఈ మ్యాచ్‌లో 10 సెకన్ల ప్రకటనకే రూ. 40 లక్షల వరకు ధర పలుకుతుండగా.. ప్రకటనల ఆదాయంలో రూ. 200- 250 కోట్ల వరకు నష్టం సంభవించే ఛాన్స్ ఉంది. ఇక, పాకిస్థాన్ కి కూడా పెద్ద మొత్తంలో నష్టాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

భారత్ కొలంబోకు వెళ్తుందా?: భారత్ జట్టు షెడ్యూల్ ప్రకారమే శ్రీలంకకు వెళ్తుంది. మ్యాచ్ జరిగే అవకాశాలు మెరుగ్గా ఉండటంతో, ప్రాక్టీస్, మీడియా కార్యక్రమాలన్నీ యథావిధిగా కొనసాగిస్తారు. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియానికి భారత్ జట్టు సమయానికి చేరుకుంటుండగా, ఒకవేళ పాకిస్థాన్ జట్టు హాజరుకాకపోతే మ్యాచ్ రిఫరీ నిర్ణయం కోసం వేచి చూస్తారు. అయితే, ఇండియా- పాక్ మ్యాచ్‌పై ఇంకా స్పష్టత రాకపోయినా, ఐసీసీ-ౣజదీ మధ్య జరుగుతున్న చర్చలు కొంత ఆశను కలిగిస్తున్నాయి. కానీ, రాజకీయ జోక్యం, వాణిజ్య ప్రయోజనాలు, న్యాయపరమైన అంశాలు ఈ వివాదాన్ని మరింత క్లిష్టంగా మారుస్తున్నాయి. ఫిబ్రవరి 15వ తేదీన ఏం జరుగుతుంది అన్నది ప్రపంచ క్రికెట్ అభిమానులు ఉత్కంఠగా వేచి చూస్తున్నారు.

## బీసీసీఐ నుంచి పిలుపు వస్తే, సూర్య ఫ్రాంక్ చేశాడని అనుకున్నా - సిరాజ్

స్పోర్ట్స్ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో చివరి క్షణంలో స్థానం దక్కించుకున్నాడు హైదరాబాద్ స్టార్ బౌలర్ మహమ్మద్ సిరాజ్. గౌతమ్ గంభీర్ ఏరుకోరి తెచ్చుకున్న హర్షిత్ రాణాకు గాయమైన నేపథ్యంలో మహమ్మద్ సిరాజ్ వరల్డ్ కప్ జట్టులోకి వచ్చాడు. దానికి తగ్గట్టుగానే, శనివారం జరిగిన యూఎస్ఏ మ్యాచ్ లో కూడా అద్భుతంగా రాణించాడు మహమ్మద్ సిరాజ్. సింపుల్ గా చెప్పాలంటే యూఎస్ఏపై టీమిండియా గెలిచిందనడానికి ముఖ్య కారణం మహమ్మద్ సిరాజ్.

చివరి క్షణంలో జట్టులోకి వచ్చి అద్భుతం చేసిన సిరాజ్

టీ20 వరల్డ్ కప్ 2026 లో భాగంగా భారత్, యూఎస్ఏ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. అయితే ఇందులో యూఎస్ఏ జట్టు ముందు చిన్న లక్ష్యం ఉంది. ఈ నేపథ్యంలోనే చాలా రోజుల తర్వాత టీ20 జట్టులోకి వచ్చిన మహమ్మద్ సిరాజ్, బీసీసీఐ నమ్మకం పెట్టి అప్పగించిన డ్యూటీని ఫినిష్ చేశాడు. ఈ మ్యాచ్ లో యూఎస్ఏ జట్టుకు సంబంధించిన మూడు కీలక వికెట్లు పడగొట్టాడు మహమ్మద్ సిరాజ్. మొత్తం నాలుగు ఓవర్లు సంధించిన మహమ్మద్ సిరాజ్, కేవలం 29 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. 7.20 ఎకనామితో బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్ లో రియల్ హీరోగా మహమ్మద్ సిరాజ్ నిలిచాడు. బ్యాటింగ్ లో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ భారత జట్టును ఆదుకుంటే, బౌలింగ్ మాత్రం మహమ్మద్ సిరాజ్ తన సత్తా చాటాడు.

వరల్డ్ కప్ లోకి రావడం పై సిరాజ్ కామెంట్

చివరి క్షణంలో టీ20 వరల్డ్ కప్ జట్టులోకి రావడం పై మహమ్మద్ సిరాజ్ తాజాగా స్పందించారు. యూఎస్ఏ పై విజయం సాధించిన తర్వాత మహమ్మద్ సిరాజ్ తన అనుభవాన్ని పంచుకున్నారు. అసలు వరల్డ్ కప్ జట్టులోకి వస్తానని నమ్మకం తనకు లేదని తెలిపారు. జట్టును ప్రకటించిన తర్వాత చివరి క్షణంలో తనకు ఫోన్ కాల్ వచ్చిందని వివరించారు మహమ్మద్ సిరాజ్. లగేజ్ మొత్తం రెడీ చేసుకో, టీ20 ప్రపంచ కప్ ఆడేందుకు వచ్చేసేయ్ అంటూ సూర్య భాయ్ ఫోన్ కాల్ చేసాడట. దీంతో సూర్య కుమార్ యాదవ్ చేసేది అంతా ఫ్రాంక్ అనుకోని లైట్ తీసుకున్నాడట మహమ్మద్ సిరాజ్. కానీ ఆ తర్వాత సూర్య భాయ్ గట్టిగా చెప్పడంతో నమ్మాడట మహమ్మద్ సిరాజ్. ఈ విషయాన్ని యూఎస్ఏ తో మ్యాచ్ ఫినిష్ అయిన తర్వాత పంచుకున్నాడు మహమ్మద్ సిరాజ్. కాగా టీ20 వరల్డ్ కప్ 2026 కోసం హర్షిత్ రాణా సెలెక్ట్ అయి.. ప్రాక్టీస్ చేసే క్రమంలో గాయపడ్డాడు. దీంతో వరల్డ్ కప్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అటు వాషింగ్టన్ సుందర్ పరిస్థితి కూడా ఇంకా క్లారిటీ లేదు.




## భారత జట్టుకు బిగ్ రిలీఫ్..రెండో టీ20 కోసం ఆ డేంజర్ ప్లేయర్




స్పోర్ట్స్ న్యూస్, 08 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 వరల్డ్ కప్ 2026 నేపథ్యంలో భారత జట్టుకు భారీ ఊరట లభించింది. మొదటి టీ20 గెలిచిన భారత జట్టులోకి మరో కొత్త ప్లేయర్ రాబోతున్నాడు. ఈ మధ్య కాలంలో వరుస గాయాలతో భారత జట్టు సతమతమవుతున్న సంగతి తెలిసిందే. చివరి క్షణంలో హర్షిత్ రాణా లాంటి డేంజర్ బౌలర్ భారత జట్టుకు దూరమయ్యారు. దీంతో హుటా హుటిన మహమ్మద్ సిరాజ్ లాంటి బౌలర్ ను దింపాల్సి వచ్చింది. అటు టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్ కంటే ముందే వాషింగ్టన్ సుందర్ గాయపడ్డాడు.

వాషింగ్టన్ సుందర్ వచ్చేస్తున్నాడు..సూర్య ప్రకటన

అయితే అతని హెల్త్ అప్డేట్ తాజాగా సూర్య కుమార్ యాదవ్ ఇచ్చారు. రెండో టీ20 సమయానికి వాషింగ్టన్ సుందర్ భారత జట్టులో చేరతాడని శుభవార్త చెప్పారు కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్. ఇందులో ఎలాంటి డౌట్ లేదని క్లారిటీ ఇచ్చారు. ఢిల్లీ వేదికగా నమీబియా వర్సెస్ భారత జట్టు మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ ఈ నెల 12వ తేదీన జరుగనుంది. అంటే మరో నాలుగు రోజుల గ్యాప్ ఉంటుంది. ఈ మ్యాచ్ సందర్భంగా ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ జట్టులోకి వస్తాడని తెలిపారు. టీ20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డేలు, టీ20 సిరీస్ జరిగింది. అయితే తొలి వన్డే సందర్భంగా భారత ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ చేతికి గాయమైంది. దీంతో న్యూజిలాండ్ తో జరిగిన వన్డేలు, టీ20లకు దూరమయ్యాడు వాషింగ్టన్ సుందర్.

ఆ సమయంలో వాషింగ్టన్ సుందర స్థానంలో ఆయుష్ బదోనిని స్క్వాడ్ లోకి తీసుకుంది భారత క్రికెట్ నియంత్రణ మండలి. అయితే అతనికి ఆడే అవకాశం పెద్దగా రాకపోయినా.. న్యూజిలాండ్ సిరీస్ కోసం మాత్రం తీసుకున్నారు. అయితే ఇప్పటికే వాషింగ్టన్ సుందర్ కోలుకున్నాడని సూర్య కుమార్ యాదవ్ తాజాగా తెలిపారు. టీ20 వరల్డ్ కప్ లో భాగంగా భారత జట్టు ఆడే రెండో టీ20కి అందుబాటులోకి కూడా రాబోతున్నారట. దీంతో భారత జట్టు శిబిరంలో నూతన ఉత్సాహం నెలకొంది. ఒకవేళ వాషింగ్టన్ సుందర్ రెండవ టీ20లో బరిలోకి దిగితే ఒకరిపై వేటుపడే ప్రమాదం ఉంటుంది. వరుణ్ చక్రవర్తిని పక్కకు పెట్టే ఛాన్సులు కనిపిస్తున్నాయి. అతన్ని ఈ టోర్నమెంట్ నాకౌట్ దశలో వాడుకునేందుకు సూర్య కుమార్ యాదవ్ ప్లాన్ చేస్తున్నారట. గ్రూప్ స్టేజ్ లో వరుణ్ చక్రవర్తిని పక్కకు పెడతారని అంటున్నారు. దీంతో అతని స్థానంలో వాషింగ్టన్ సుందరకు ఛాన్స్ వస్తుంది.

భారత జట్టు షెడ్యూల్

టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ లో భాగంగా ఫిబ్రవరి 7వ తేదీన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో భారత్ మ్యాచ్ ఆడింది. ఇందులో భారత జట్టు 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక 12వ తేదీన నమీబియాతో మరో మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్ ఢిల్లీ వేదికగా జరుగుతుంది. ఫిబ్రవరి 15వ తేదీన పాకిస్తాన్, ఫిబ్రవరి 18వ తేదీన నెదర్లాండ్స్ తో భారత మ్యాచ్ లు షెడ్యూల్ అయ్యాయి.

# సినిమా న్యూస్



# 45 ఏళ్ల వయసులో సురేఖా వాణి రెండో పెళ్లి

## సుప్రిత సెన్సేషనల్ కామెంట్స్



టాలీవుడ్‌లో తల్లి, అక్క, వదిన వంటి పాత్రల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సురేఖావాణి. ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారుతుంది. సినిమాల్లో పద్ధతిగా కనిపించే సురేఖ, వ్యక్తిగత జీవితంలో మాత్రం తన కూతురు సుప్రితతో కలిసి వెకేషన్స్ ఎంజాయ్ చేస్తూ, గ్లామరస్ ఫొటోలతో కుర్రాళ్ల గుండెల్లో సెగలు పుట్టిస్తున్నారు. ఇప్పుడు తన కూతురు సుప్రిత హీరోయిన్‌గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమైంది. బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి సరసన 'నాయుడు గారి అమ్మాయితో చౌదరి గారి అబ్బాయి' అనే సినిమాతో సుప్రిత త్వరలోనే వెండితెరపై మెరవనుంది.

ఈక్రమంలో.. తాజాగా.. ఓ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో సుప్రిత తన తల్లి సురేఖావాణి గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తన తల్లి రెండో పెళ్లిపై సుప్రిత సంచలన నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. "మా అమ్మకు ఒక తోడు ఉండాలని నేను బలంగా కోరుకుంటున్నాను. భవిష్యత్తులో నేను పెళ్లి చేసుకుని వెళ్ళిపోతే ఆమె ఒంటరి అయిపోతుంది. అందుకే అమ్మకు రెండో పెళ్లి చేసిన తర్వాతే నేను పెళ్లి చేసుకుంటాను" అని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచింది. తన తల్లి రెండో పెళ్లి విషయంలో ఇప్పటికే తన మేనమామలతో కూడా మాట్లాడానని, అమ్మకు మంచి తోడును వెతికే బాధ్యత తనదేనని ఆమె స్పష్టం చేసింది.

తల్లికి కాబోయే భర్త గురించి కొన్ని కండీషన్లు కూడా పెట్టింది సుప్రిత. "మా అమ్మను ప్రశ్నించకుండా, ఆమెను తనకి నచ్చినట్లు ఉండనిచ్చే వ్యక్తి కావాలి. ముఖ్యంగా ఆమెను ఎంతో ప్రేమగా చూసుకోవాలి" అని చెప్పింది. అయితే సురేఖావాణి మాత్రం తన దివంగత భర్త స్థానాన్ని ఎవరికీ ఇవ్వడానికి ఇష్టపడటం లేదని సుప్రిత వెల్లడించింది. ఇక తన పెళ్లి గురించి చెబుతూ.. తనకు కాబోయే భర్త తనను బాగా అర్థం చేసుకోవాలని, తాను వండిన నాన్-వెజ్ వంటకాలను సైలెంట్‌గా తినాలని సరదాగా చెప్పుకొచ్చింది. సుప్రిత చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

# యుద్ధం మొదలైంది

## సుధీర్ 'గోట్' నుంచి పవర్ ఫుల్ పోస్టర్



సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా తెరకెక్కుతున్న సినిమా G.O.A.T(గోట్) గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ ట్యాగ్ లైన్. మహాతేజ క్రియేషన్స్, జైష్ణవ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై చంద్రశేఖర్ రెడ్డి నిర్మాణంలో వేదవ్యాస్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్, సాంగ్స్ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఇక లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా మేకర్స్ ఓ పవర్ ఫుల్ పోస్టర్‌ను షేర్ చేశారు.

ఈ మేరకు ఎక్స్ వేదికగా.. 'వధువును దొంగిలించారు. యుద్ధాన్ని ప్రారంభించారు.. GOAT TheMovie – త్వరలో థియేటర్లలోకి వస్తుంది.. అధికారిక ప్రకటన అతి దగ్గరలో ఉంది' అని రాసుకొచ్చారు. ఇక పోస్టర్‌లో హీరో సుధీర్ పాటు హీరోయిన్ దివ్య భారతి, మరో ఇద్దరు యాక్టర్స్ వన్ సైడ్ షేడ్ ఉన్న ఫొటోను షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటుంది.

# రామ్ పోతినేని

## ఒకేసారి రెండు భారీ ప్రాజెక్ట్స్

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన తదుపరి చిత్రాల విషయంలో వేగం పెంచారు. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించేందుకు ఆయన రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెట్టినట్లు సమాచారం. గత ఏడాది రామ్ నటించిన ఆంధ్ర కింగ్ తాలూకా ఫ్లాప్ అయింది. ఈసారి మాత్రం ఎలాగైనా హిట్ కొట్టాలని రామ్ పోతినేని ఫిక్స్ అయ్యారు. అందుకే ఒకేసారి రెండు విభిన్నమైన జోనర్లను ఎంచుకొని ప్రేక్షకులను సర్ప్రైజ్ చేయబోతున్నారు. కథలు పక్కాగా కుదిరితే, అందులో ఒకటి మార్చిలో, మరొకటి ఏప్రిల్ నెలలో సెట్స్ మీదకు వెళ్లనున్నాయి. ఈ రెండు సినిమాల చిత్రీకరణను రామ్ సమాంతరంగా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాడట రామ్.

అందులో ఒక సినిమాకు దర్శకుడు కిషోర్ తిరుమల కథ అందిస్తున్నాడు. రామ్ – కిషోర్ తిరుమల కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'నేను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగీ' రెడ్ సినిమాలు చిత్రాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. ఇప్పుడు వీరిద్దరి కాంబోలో మరో లవ్ ఎమోషనల్ స్టోరీ రాబోతోంది. అయితే ఈ చిత్రానికి కిషోర్ తిరుమల కేవలం కథను మాత్రమే అందిస్తున్నారు, దర్శకుడు ఎవరనేది ఇంకా ఖరారు కావాల్సి ఉంది. రామ్ మార్క్ రొమాంటిక్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా సాగనుంది. ఇక రామ్ కెరీర్‌లో ఇప్పటివరకు టచ్ చేయని జోనర్ అంటే అది సూపర్ నేచురల్ థ్రిల్లర్. శ్రీ విష్ణు నటించిన 'మృత్యుంజయ' సినిమా దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. కంటెంట్ పరంగా ఎంతో కొత్తగా ఉండే ఈ థ్రిల్లర్ రామ్ ఇమేజ్‌ను కొత్త కోణంలో ఆవిష్కరించబోతోందని టాక్. వేసవి నాటికల్లా ఈ రెండు సినిమాల హడావిడి మొదలుకానుంది.



# వాలెంటైన్స్ డే నాడు గ్లోబల్ స్టార్ సర్‌ప్రైజ్

## పెద్ది' నుంచి అదిరిపోయే అప్‌డేట్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో రాబోతున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన 'చికిరి చికిరి' సాంగ్ సోషల్ మీడియాలో ప్రభంజనం సృష్టించింది. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లలో అత్యధిక వ్యూస్ సాధించి రికార్డులను తిరగరాసిన ఈ పాట, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. తాజాగా ఈ సినిమా నుంచి రెండో పాట విడుదలకు చిత్ర యూనిట్ ముహూర్తం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ఈ సాంగ్‌ను రిలీజ్ చేయనున్నట్లు సమాచారం.

అయితే, ఇది రామ్ చరణ్ క్యారెక్టర్‌ను పవర్‌ఫుల్‌గా పరిచయం చేస్తూ సాగే 'ఇంట్రడక్షన్ సాంగ్' అని ఫిల్మ్ నగర్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ గీతం మెగా అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంటుందని తెలుస్తోంది. ఇక ఈ సినిమా విడుదల తేదీ విషయంలో ఒక ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. మొదట ఈ చిత్రాన్ని మార్చి 27న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే, సరిగ్గా దానికంటే ఒక రోజు ముందు అంటే మార్చి 26న పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. బాబాయ్ సినిమాతో బాక్సాఫీస్ వద్ద పోటీ పడటం ఇష్టం లేని రామ్ చరణ్, తన సినిమాను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. బాబాయ్ కోసం అబ్బాయి రిలీజ్ డేట్‌ను త్యాగం చేసి, ఏప్రిల్ 30కి మార్చుకుని అందరి ప్రశంసలు పొందుతున్నాడు.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com